# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





అంగరంగవైభవంగా బసవ జయంతి వేడుకలు


అనంతపురము | సంపుటి:02 | సంచిక:225 | గురువారం | మే 01, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Vijayawada, Circulated at AndhraPradesh & Telangana


# మా అమరావతి అని గర్వంగా చెప్పుకునేలా నిర్మిస్తాం

**-టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు, బూత్‌స్థాయి కార్యకర్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్**

**-మే 2న జరిగే అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభ కార్యక్రమానికి తరలిరావాలని పిలుపు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు, యువత ఆకాంక్ష తీరే విధంగా రాజధాని నిర్మాణం ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అమరావతి నిర్మాణం ద్వారా వచ్చే ఆదాయంతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరిన్ని చేపట్టవచ్చన్నారు. రాజధాని స్వయం ఆధారిత ప్రాజెక్టన్న సీఎం, వచ్చే 3 ఏళ్లలోనే అమరావతిలో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తామని చెప్పారు. సాక్షి మీడియాలో వచ్చేవి ఎప్పుడూ తప్పుడు వార్తలేనన్న చంద్రబాబు, వైఎస్సార్సీపీ నేతలు చేసినన్ని తప్పులు ఎవరూ చేయలేదని ధ్వజమెత్తారు.తెలుగుదేశం ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు, బూత్‌స్థాయి కార్యకర్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

మే 2న జరగుతున్న అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభ కార్యక్రమానికి పార్టీ ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. రాజధానిలో చేపట్టే 49 వేల కోట్ల పనులకు మోదీ శంకుస్థాపన చేస్తారని ముఖ్యమంత్రి వెల్లడించారు. వీటితో పాటు వర్చువల్ విధానంలో రాష్ట్రంలో DRDO, DPIIT, NHAI, RAILWAYSకు సంబంధించి 57,962 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు మోదీ చేతుల మీదుగా జరగనున్నట్లు వెల్లడించారు.

**పోలవరం ప్రాజెక్టు 2027 నాటికి పూర్తి:** గత పాలకులు మూడు రాజధానుల పేరుతో రాజధానిని నిర్వీర్యం చేశారని చంద్రబాబు మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలు, రాజధాని రైతుల పోరాటానికి ఫలితం లభించిందన్నారు.

గత ప్రభుత్వంలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఎన్నికల ముందు చెప్పామని గుర్తు చేశారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకెళ్తున్నందున ఆర్థిక కష్టాలున్నా ఈ 10 నెలల్లో పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు. వచ్చే నెలలోనే అన్నదాత, తల్లికి వందనం పథకాలు ప్రారంభించటంతో పాటు పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తామని పునరుద్ఘాటించారు.


మిగతా 2లో






## బుడమేరు గండ్లు మరమ్మత్తులకు పూర్తైన టెండర్ల ప్రక్రియ

**-సీజన్ మొదలయ్యే నాటికి పనులు పూర్తి చేయాలి**

**-ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి నిమ్మల**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

బుడమేరు ఆకస్మిక వరదలకు కారణమైన మూడు గండ్లుకు సంబంధించిన మరమ్మత్తుల కోసం టెండర్ల ప్రక్రియ పూర్తవ్వడంతో, పనులు వెంటనే మొదలుపెట్టి, సీజన్ పూర్తయ్యేలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు జలవనరుల శాఖ మంత్ర నిమ్మల రామానాయుడు. బుధవారం అమరావతి సచివాలయంలో బుడమేరు ఆధునీకరణ, పోలవరం ఎడమ కాలువ పనుల పై, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారాయన. ఈ సమీక్షలో ఈఎన్సీ ఎం.వెంకటేశ్వరరావు, ఆయా ప్రాజెక్టుల సీఈలు, ఎస్ఈలు, ఈఈలు, ఏజెన్సీల ప్రతినిధులు, మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.బుడమేరు డైవర్షన్ కెనాల్ ను 37,500 క్యూసెక్కులకు పెంచేలా పెండింగ్ పనులు పూర్తి చేయడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు మంత్రి నిమ్మల రామానాయుడు.


మిగతా 2లో


## సింహాచల క్షేత్రంలో మహాపచారం



**- భక్తుల మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి**

**- హిందూ ధర్మం పట్ల ఏమాత్రం గౌరవం లేని ప్రభుత్వమిది**

**- కూటమి పాలనలో హిందూ ఆలయాలను భ్రష్టుపట్టించారు**

**మాజీ దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆగ్రహం**

## జనాభా లెక్కింపులో కులగణన..కేంద్రం కీలక నిర్ణయం





న్యూఢిల్లీ:దేశంలో కులగణనపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే జన గణనలో కుల గణన అంశాన్ని చేర్చాలని కేంద్ర కేబినేట్ నిర్ణయించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గం సమావే శంలో ఈ నిర్ణయం తీసుకు న్నట్లు భేటీ అనంతరం కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. కులగణన విషయంలో కాంగ్రెస్ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కులగణనను ఆ పార్టీ రాజకీయంగా వాడుకున్నట్లు విమర్శలు చేశారు.కులగణన అంశం కేంద్రం పరిధిలోకి వస్తున్నప్పటికీ, కొన్ని రాష్ట్రాలు మాత్రం సర్వేల పేరుతో వాటిని నిర్వహించాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ విమర్శించారు. తదుపరి దేశవ్యాప్తంగా చేపట్టే జనా భా లెక్కల ప్రక్రియలో కులగణనను చేర్చి పారదర్శకంగా చేపట్టాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. అయితే, ఏప్రిల్ 2020లోనే జనాభా లెక్కలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ కరోనా కారణంగా వాయిదా పడింది.దేశంలో పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు చెప్పారు. మేఘాలయ, అసోం జాతీయ రహదారుల ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినట్లు వైష్ణవ్ వెల్లడించారు. 22 వేల 846 కోట్ల రూపాయలతో షిల్లాంగ్ నుంచి సిల్చార్ వరకు హైస్పీడ్ కారిడార్ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. క్వింటా చెరకుకు అదనంగా 15 రూపాయలను చెల్లించాలని నిర్ణయించినట్లు చెప్పారు. క్వింటా చెరకుకు 355 రూపాయలు మద్దతు ధర చెల్లించాలని మంత్రివర్గం నిర్ణయించిందని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

## తెలంగాణ కులగణన దేశానికి మోడల్: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం చేపట్టే కులగణనకు కాంగ్రెస్ పార్టీ పూర్తిగా సహకరిస్తుందని.. రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్రం బుధవారం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. జనాభ లెక్కలతో పాటు కులగణన కూడా చేయనున్నట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు.

కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయాన్ని రాహుల్ గాంధీ స్వాగతించారు. కులగణనకు నిర్ణీత సమయం తెలపాలని కేంద్రాన్ని కోరారు. తెలంగాణలో చేసిన కులగణన బ్లూప్రింట్‌గా, దేశానికి మోడల్‌గా ఉంటుందని అన్నారు. కులగణన అనేది కేవలం తొలి మెట్టు మాత్రమే అని.. ఇందులో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉండాలని రాహుల్ పిలుపునిచ్చారు.

## సింహాచలంలో గోడకూలి ఏడుగురు భక్తులు మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి

**మృతుల కుటుంబాలకు సంతాపం**

**తెలిపిన ముఖ్యమంత్రి**

**ఉన్నతాధికారులు, మంత్రులతో సీఎం టెలీకాన్ఫరెన్స్**

**క్షతగాత్రులకు అత్యవసర వైద్య సేవలు అందించాల్సిందిగా ఆదేశం**

**గోడ కూలిన ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణ**

**మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం, క్షతగాత్రులకు రూ.3 లక్షల సాయం**

**మృతుల కుటుంబాల్లో ఒకరికి దేవాదాయ శాఖలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగం**

**బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్న ముఖ్యమంత్రి**

## నెల్లూరు జిల్లా కారు ప్రమాదంలో ఐదుగురు వైద్య విద్యార్థుల మృతిపై జగన్ దిగ్భ్రాంతి



ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-

నెల్లూరు జిల్లా కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం వద్ద జరిగిన కారు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందడంపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ముంబయి జాతీయ రహదారిపై ఉన్న పెట్రోల్‌బంకు వద్దకు రాగానే అదుపుతప్పిన కారు ఓ ఇంట్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఆ ఇంట్లో నివసిస్తున్న వెంకటరమణయ్య (50) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు వైద్య విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. నె ల్లూరులో చికిత్స పొందుతూ ఐదుగురు వైద్య విద్యార్థులు సైతం ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనలో ఐదుగురు వైద్య విద్యార్థులు, మరొకరు మృత్యువాత పడటంపై తీవ్రవిచారం వ్యక్తం చేశారు. ఇటువంటి దుర్ఘటన చోటు చేసుకోవడం అత్యంత బాధాకరమన్నారు. ప్రమాదంలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## సింహాచలం దుర్ఘటనకు ముమ్మాటికీ ప్రభుత్వానిదే బాధ్యత



### ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి:వైయస్ జగన్

ప్రజాభూమిప్రతినిధి,విశాఖపట్నం:

సింహాచలంలోని శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో గోడ కూలి మరణించిన వారి కుటుంబ సభ్యులను మాజీ ముఖ్యమంత్రి, వైయ స్ఆర్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శించారు. చందనోత్సవం సందర్భంగా బుధవారం తెల్లవారుజామున స్వామి వారిని దర్శించుకునేందుకు రూ.300 టికెట్ కొనుక్కుని క్యూలో నిల్చున్న వారిపై గోడ కూలడంతో ఏడుగురు దుర్మరణం చెందారు. ఈ ఘటనలో దంపతులతో సహా, ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందారు. తాడేపల్లి నుంచి విశాఖ వచ్చిన వైయస్ జగన్, నేరుగా చంద్రంపాలెం చేరుకుని, అక్కడ ఉమామహేష్, శైలజ భౌతికకాయాలకు నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం అక్కడే వైయస్ జగన్ మీడియాతో మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆయన ఏమన్నారంటే..:

సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి



చందనోత్సవం సందర్భంగా స్వామి వారి దర్శనం కోసం వచ్చినవారు ఇలా చనిపోవడం దురదృష్టకరం. ఈ ఘటనలో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. చనిపోయిన వారి ఆత్మలు శాంతించాలి.


మిగతా 2లో

ప్రజాభూమి

### ప్రముఖ జానపద కళాకారుడు నాయక్ కు "ఉరసం" సత్కారం

ప్రజాభూమిప్రతినిధి,పలాస:

: ప్రముఖ జానపద కళాకారుడు ప్రభుత్వ కందుకూరి పురస్కార గ్రహీత డాక్టర్ కుమార్ నాయక్ కు ఉద్దానం రచయితల సంఘం (ఊరసం) పలాస మండలం మకన్నపల్లిలో బుధవారం సత్కరించారు ఉరసం అధ్యక్షుడు కుతూమ వినోద్ మాట్లాడుతూ గతంలో రెండు నంది అవార్డులు జానపద విభాగంలో డాక్టరేట్ నాగాలాండ్ గవర్నర్ల గణేషన్ హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా అవార్డులు అందుకున్న ఘనత కుమార్ నాయక్ కు ఉందన్నారు.



# సింహాచల క్షేత్రంలో మహాపచారం

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లిగూడెం:

సింహాచల క్షేత్రంలో దుర్ఘటనకు కూటమి ప్రభుత్వమే బాధ్యత వహించాలని మాజీ దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ డిమాండ్ చేశారు. తాడేపల్లిగూడెంలో మీడియాతో మాట్లాడుతూ దేవాదాయశాఖలో అవినీతి వల్లే నాసిరకం పనులతో భక్తుల ప్రాణాలను బలి తీసుకున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత రాష్ట్రంలో హిందూ ఆలయాలను భ్రష్టు పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వానికి హిందూ ధర్మం పట్ల ఎటువంటి గౌరవం లేదని అన్నారు. ఇంకా ఆయనేమన్నారంటే..."సింహాచలం దేవస్థానంలో స్వామివారి నిజరూపదర్శనం కోసం లక్షలాధి మంది భక్తులు వస్తూ ఉంటారు. ఇటువంటి ప్రతిష్టాత్మక ఉత్సవం సందర్భంగా ప్రభుత్వపరంగా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలి. భక్తులకు సజావుగా దర్శనం లభించేలా అన్ని చర్యలు తీసుకోవాలి. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హిందూ ఆలయాల పట్ల అత్యంత నిర్లక్ష్యపు వైఖరి ప్రదర్శిస్తోంది. భక్తుల భద్రత పట్ల బాధ్యతారహితంగా వ్యవహరిస్తోంది. సింహాచల ఆలయంలో మూడువందల రూపాయల టిక్కెట్లు తీసుకున్న భక్తులు మూడు రోజుల కిందట నిర్మించిన గోడ కూలి మీద పడటంతో ఏడుగురు చనిపోవడం అత్యంత బాధాకరం. గత ప్రభుత్వంలో అత్యంత పారదర్శకంగా పిలిచిన టెండర్లను రద్దు చేసి, కూటమి ప్రభుత్వం తమకు కావాల్సిన వారికి, అనర్హులకు అంచనాలను పెంచి పనులు అప్పగిస్తూ వస్తున్నారు. దీనిలో భాగంగానే సింహాచలంలో కూడా అవినీతి, నాసిరకం పనుల కారణంగా ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందారు. అనేక మంది క్షతగాత్రులయ్యారు. ప్రమాదం జరిగినప్పుడు పోలీసులు, రెవెన్యూ, దేవాదాయశాఖ అధికారులు ఎవ్వరూ లేరు. కేవలం స్వామివారి సేవకు వచ్చిన వాలంటీర్లు మాత్రమే ఉన్నారు. వారు మాత్రమే సహాయక చర్యల్లో పాల్గొన్నారు.- వైయస్ఆర్‌సీపీ హయాంలో హిందూ ధర్మం పరిఢవిల్లిందిగత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో హిందూ దేవాలయాల్లో సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇస్తూ, చాలా సంతోషంతో తృప్తిగా స్వామివారి దర్శనం జరిగేలా చూశాం. శ్రీశైల క్షేత్రంలో సాలమండపాలను భక్తుల వసతి కోసం ఆధునీకరించేందుకు వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం అన్ని సిద్ధం చేసింది. కూటమి ప్రభుత్వం రాగానే దానిని పక్కకకుపెట్టేసింది. ఉత్తర రాజగోపురం నిర్మించిన తరువాత దానిపైన కలశాలు పెట్టేందుకు ఏ ప్రభుత్వం ముందుకు రాకపోతే, దానిని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఆరు కేజీల బంగారంతో కలశాలను చేయించి, అత్యంత వైభవంగా ప్రతిష్టించాం. ఈ కార్యక్రమానికి కంచి, పుష్పగిరి, కాశీ పీఠాధిపతులు పాల్గొన్నారు. మహాకుంభాభిషేకం ను సంప్రదాయ సిద్దంగా నిర్వహించాం. 49 ఆలయాల్లో ఏకకాలంలో మహాకుంభాభిషేకం నిర్వహించాం. హిందూ ధార్మికవేత్తలు దీనిని ఎంతగానే ప్రశంసించారు. అలాగే 225 కోట్లతో దుర్గమ్మ ఆలయంలో భక్తులకు మాస్టర్ ప్లాన్‌తో అభివృద్ధి కార్యక్రమాలు చేశాం. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి ఆలయంలోనూ మాసోత్సవాలను నిర్వహించాం. - కూటమి పాలనలో హిందూధర్మంపై దాడికూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తాను సనాతన హిందూవాదిగా కొత్త అవతారం ఎత్తి హైందవ ధర్మ పరిరక్షణపై అనేక సార్లు మాట్లాడారు. సింహాచలం ఆలయంలో ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల భక్తులు మృతి చెందితే ఆయన దీనిపై ఎందుకు స్పందించడం లేదు? ఇటువంటి నిర్లక్ష్యం జరుగుతున్నా పచ్చ మీడియాకు కనిపించడం లేదు. గతంలో గోదావరి పుష్కరాల్లో కూడా చంద్రబాబు ప్రచార యావ కోసం 29 మంది భక్తులను పొట్టన పెట్టుకున్నారు. కృష్ణా పుష్కరాల సందర్భంగా నలబైకి పైగా హిందూ ఆలయాలను ధ్వంసం చేశారు. ఆనాటి చంద్రబాబు ప్రభుత్వంలో బీజేపీ మంత్రి దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్నారు. ఆలయాలను పగులకొట్టి, దేవతామూర్తుల విగ్రహాలను చెత్త ట్రాక్టర్‌లలో తరలించినా బీజేపీ మాట్లాడలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో హిందూ ధర్మంపైనా, హిందూ ఆలయాలపైనా ఇదే తరహాలో దాడి జరుగుతోంది. ఇటీవల తిరుపతిలో వైకుంఠ ద్వారదర్శనం కోసం వచ్చిన భక్తుల విషయంలో కూడా ఇదే తరహాలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి ఆరుగురి ప్రాణాలను బలి తీసుకుంది. ఈ ఘటనపై హిందూ ధర్మాన్ని కాపాడటానికే ఉన్నానని చెప్పుకునే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తాను క్షమాపణలు చెబుతున్నాను, టీటీడీ చైర్మన్, ఈఓలు కూడా క్షమాపణలు చెప్పాలంటూ దుర్ఘటనను డైవర్ట్ చేసేందుకు ప్రయత్నించారు. కనీసం డిప్యూటీ సీఎంను టీటీడీ చైర్మన్ పట్టించుకోకుండా క్షమాపణలు చెబితే పోయిన ప్రాణాలు తిరిగి వస్తాయా అని ఎద్దేవా చేశారు. ఇలా ఉంది కూటమి పాలన. ఇటీవలే శ్రీకాకుళం జిల్లాలోని శ్రీకూర్మం క్షేత్రంలో శ్రీమహావిష్ణు అవతారంగా పూజించే నక్షత్ర తాబేళ్ళు పోషణలో నిర్లక్ష్యం వల్ల పెద్ద సంఖ్యలో మృతి చెందాయి. వాటిని చెత్త కుప్పలో పడేసి తగులబెట్టారు. గత వైయస్ఆర్‌సీపీ పాలనలో వాటికి ఒక నెంబర్ ఇచ్చి, వాటి పోషణ విషయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకున్నాం. నేడు కూటమి ప్రభుత్వంలో నక్షత్ర తాబేళ్ళ పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. వాటి దుస్థితి చూసి భక్తులు కంటతడి పెడుతున్నారు. తిరుపతి గోశాలలో మూడు నెలల్లో వందకు పైగా గోమాతలు నిర్లక్ష్యం వల్ల చనిపోతే వాటిని వైయస్ఆర్‌సీపీ వెలుగులోకి తీసుకువచ్చింది. గోమాతల మరణాలపై టీటీడీ చైర్మన్ ఎంతో నిర్లక్ష్యంతో ఎద్దేవా చేస్తూ మాట్లాడారు. తిరుమల పవిత్రన కాపాడతానంటూ ప్రాయశ్చిత్త దీక్షలు చేసిన పవన్ కళ్యాణ్ దీనిపై మాత్రం మాట్లాడరు. తనకు అవసరం వచ్చినప్పుడు మాత్రమే సినిమా ఫక్కీలో బయటకు వచ్చి పంచ్ డైలాగులు చెప్పడం, ఉద్రేకంతో ఊగిపోవడం చేస్తుంటారు. కడపజిల్లా కాశీనాయన క్షేత్రంలో అన్నదాన సత్రాలను అటవీశాఖ అధికారులే కూల్చి వేస్తే, ఆ శాఖకు ప్రాతినిధ్యం వహించే పవన్ కళ్యాణ్ నోరు మెదపలేదు. కాశీనాయన క్షేత్ర పవిత్రనను పరిగణలోకి తీసుకుని, అటవీశాఖ పరిధిలోకి వచ్చే భూములను డీ నోటిఫై చేయాలని కేంద్రానికి లేఖ రాశారు. కానీ కూటమి ప్రభుత్వం అత్యంత దారుణంగా, కిరాతకంగా భక్తులకు సేవలందించే సత్రాలను బుల్‌డోజర్లతో కూల్చివేశారు. - ఆలయ సంప్రదాయాలపైనా గౌరవం లేదుసింహాచల చందనోత్సవంలో అనువంశిక ట్రస్టీ, తరువాత దేవాదాయశాఖ మంత్రి దర్శనం చేసుకుంటారు. టీటీడీ తరుపున స్వామి వారికి పట్టువస్త్రాలను సమర్పిస్తారు. ఈ ఏడాది స్వామివారికి సాక్షాత్తు సీఎం చంద్రబాబు స్వయంగా వచ్చి పట్టువస్త్రాలను సమర్పిస్తారని ప్రకటించారు. కానీ సీఎం రాలేదు, కనీసం దేవాదాయశాఖ మంత్రి కూడా రాలేదు. అంటే ఈ ప్రభుత్వానికి ఆలయ లాంఛనాలపైన కూడా కనీస గౌరవం, భక్తీ లేదని తేలిపోతోంది. భగవంతుడిని రాజకీయాలకు కూటమి ప్రభుత్వం వాడుకుంటోంది. తిరుమల వెంకటేశ్వరస్వామి వారిని కూడా వారి స్వార్థానికి వాడుకునే దుర్మార్గమైన ప్రయత్నం చేశారు. భక్తులు అత్యంత పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదంలో పంది, గొడ్డు కొవ్వు కలిసిందని సాక్షాత్తు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చేశారు. దీనిపై నిరాధారమైన ఇటువంటి ఆరోపణలు ఎలా చేస్తారంటూ సుప్రీంకోర్ట్ ఆక్షేపించింది. కృష్ణానది వరదల నుంచి డైవర్ట్ చేసేందుకు లడ్డూ కల్తీ అంటూ ఇష్టం వచ్చినట్లు హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడారు. హిందూ ధర్మం గురించి పదేపదే మాట్లాడే పవన్ కళ్యాణ్ ఈ ప్రభుత్వంలో కీలక మంత్రిగా ఉన్నారు. ఇదేనా ఆయన హిందూధర్మ పరిరక్షణ కోసం చేస్తున్న కృషి. సింహాచల ఘటనపై పవన్ కళ్యాణ్ వివరణ ఇవ్వాలని" కొట్టు అన్నారు.

## బుడమేరు గండ్లు మరమ్మత్తులకు పూర్తైన టెండర్ల ప్రక్రియ

మొదటిపేజీ తరువాయి

బుడమేరు వరద ఎనికేపాడు మీదుగా కొల్లేరు మీదుగా, ఉప్పుటేరు నుండి సముద్రంలో కలిసేలా, ప్రత్యేకంగా డీపీఆర్ తయారు చేసి నివేదిక అందించాలని అధికారులకు సూచించారు. అదేవిధ:గా బుడమేరు ఓల్డ్ ఛానెల్ కు సమాంతరంగా, మరొక కొత్త ఛానెల్ ను కూడా 20 వేల క్యూసెక్కుల సామర్ధ్యంతో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. బుడమేరు వరదల నియంత్రణకు డిజాస్టర్ మేనేజ్మెంట్ కింద, కేంద్రం సహాకారంతో ముందుకు వెళ్ళేలా, మున్సిపల్, రెవిన్యూ, డిజాస్టర్ మేనేజ్మెంట్ శాఖల సమన్వయంతో అంచనాలు తయారు చేసి ముందుగా నివేదికను ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేస్తామని అన్నారు. భవిష్యత్తులో బుడమేరు వరదల వల్ల విజయవాడకు ఎటువంటి ప్రమాదం లేకుండా తగిన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.

# 'మా అమరావతి' అని గర్వంగా చెప్పుకునేలా నిర్మిస్తాం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ అభివృద్ధిలో టీడీపీ పాత్ర చెరగనిది: రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు స్వర్ణాంధ్ర విజన్-2047 రూపొందించుకున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా రాజధానికి భూములు సమీకరించామన్న చంద్రబాబు, రాష్ట్ర భవిష్యత్ కోసం రైతులు భూములు ఇచ్చారని కొనియాడారు. కేంద్రం సహకారంతో రాజధానికి ప్రపంచ బ్యాంకు, ఏడీబీ రుణం ఇచ్చాయని గుర్తు చేశారు. కర్నాటక వాళ్లు మా బెంగళూరు, తెలంగాణ ప్రజలు మా హైదరాబాద్, తమిళనాడు వాసులు మా చెన్నై అని అని ఎలా చెప్పుకుంటారో, మన రాష్ట్ర ప్రజలు కూడా మా అమరావతి అని గర్వంగా చెప్పుకునేలా నిర్మిస్తామని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిలో టీడీపీ పాత్ర చెరగనిదన్న చంద్రబాబు, హైదరాబాద్ వల్ల తెలంగాణ రాష్ట్రానికి ఆదాయం వస్తోందని వివరించారు.

99 పైసలకే ఇచ్చామనేది తప్పుడు ప్రచారం: రాష్ట్రంలో అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. దేశంలో అత్యధిక పెట్టుబడులు మన రాష్ట్రానికే వస్తున్నాయని వెల్లడించారు. విశాఖపట్నంలో టీసీఎస్ స్థాపన ద్వారా భారీగా ఉద్యోగాలు లభిస్తాయననారు. భోగాపురం విమానశ్రయాన్ని కూడా శరవేగంగా నిర్మిస్తున్నామన్నారు. శ్రీసిటీలో ఎల్‌జీ కంపెనీ 5 వేల కోట్లతో పెట్టుబడులు పెట్టనుందని వివరించారు.

విశాఖలో ఉర్సా కంపెనీ పెట్టుబడులు పెట్టేందుకు ఎకరా భూమిని కోటి 50 లక్షలకు కేటాయిస్తే 99 పైసలకే ఇచ్చామని వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు వాస్తవాలు తెలిపి తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని నేతలకు సూచించారు. సాక్షి మీడియాలో ఎప్పుడూ తప్పుడు వార్తలే రాస్తారని, వైఎస్సార్సీపీ నేతలు చేసినన్ని తప్పులు ఎవరూ చేయలేదని ధ్వజమెత్తారు. వైన్, మైన్, శాండ్, ల్యాండ్ ఇలా అన్నింటిలోనూ దోచుకున్నారని దుయ్యబట్టారు.

ఏ ఎన్నికలు జరిగినా ఎన్డీఏనే గెలవాలి: కష్టపడ్డ కార్యకర్తలను గుర్తిస్తూ నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. జిల్లాల పర్యటనకు వెళ్లిన సమయంలో ఇప్పటికే 8 నియోజకవర్గాల కార్యకర్తలతో నేరుగా సమావేశమయ్యానని గుర్తు చేశారు.

పార్టీకి కార్యకర్తలే మూల స్తంభాలన్న ఆయన, ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో మూడు పార్టీల కార్యకర్తలు పాల్గొనాలని సూచించారు. మెడ మీద కత్తి పెట్టినా పార్టీ జెండా వదలని కార్యకర్తలకే తన ప్రాధాన్యమని స్పష్టం చేశారు. కార్యకర్తల మనోభావాలకు విరుద్ధంగా ఏ నాయకుడూ వ్యవహరించడానికి వీల్లేదని తేల్చి చెప్పారు. తాను ప్రభుత్వానికి ఎంత ప్రాధాన్యత ఇస్తానో, కార్యకర్తలకు కూడా అంతే ఇస్తానని స్పష్టం చేశారు. కడపలో మహానాడును ఘనంగా నిర్వహించుకుందామన్న చంద్రబాబు, ఏ ఎన్నికలు జరిగినా ఎన్డీఏనే గెలవాలని పిలుపునిచ్చారు.

అందుకే అమరావతి నుంచి: సింహాచలంలో గోడకూలి ఏడుగురు భక్తులు చనిపోవడం బాధాకరమని నేతలతో సీఎం చంద్రబాబు అన్నారు. ఘటన స్థలానికి వెళ్దామంటే భక్తుల దర్శనాలకు అంతరాయం కలుగుతుందని స్థానిక నేతలు చెప్పడంతో అమరావతి నుంచే సమీక్షించినట్లు తెలిపారు. బాధిత కుటుంబాలను మంత్రులు పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారన్న ముఖ్యమంత్రి, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారన్నారు. ఉదయం నుంచి తాను ఇతర కార్యక్రమాలు రద్దు చేసుకుని ఘటన తదనంతర పరిస్థితులను పర్యవేక్షించానని చెప్పారు.

# సింహాచలంలో గోడకూలి ఏడుగురు భక్తులు మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

సింహాచలంలో శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో గోడకూలి ఏడుగురు భక్తులు మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు పెద్దఎత్తున భక్తులు తరలిరాగా, అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి క్యూలైన్‌లో గోడ కూలి భక్తులు చనిపోవడం బాధాకరమన్నారు. ఈ ఘటనలో గాయాలైన వారికి అత్యవసర వైద్యసేవలు అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఘటన గురించి తెలిసిన వెంటనే సీఎం చంద్రబాబు జిల్లా అధికారులు, మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, డోలా బాల వీరాంజనేయ స్వామి, అనిత, అనగాని సత్యప్రసాద్, ఎంపీ భరత్, సింహాచల దేవాలయ ధర్మకర్త అశోక్ గజపతి రాజుతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

తీవ్ర విచారం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ఘటన జరిగిన తీరు, క్షతగాత్రులకు అందుతున్న వైద్య సాయం వివరాలు తెలుసుకున్నారు. గోడ కూలిన ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణకు ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు, చనిపోయిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. బాధిత కుటుంబ సభ్యులకు దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాల్లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. అలాగే, గాయపడిన వారికి రూ.3 లక్షల సాయం ఇవ్వాలని నిర్ణయించారు.

బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. మరోవైపు, గోడ కూలిన ప్రదేశంలో శిథిలాలను వెంటనే తొలిగించి భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున భక్తులు భయాందోళనలు చెందకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# సింహాచలం దుర్ఘటనకు ముమ్మాటికీ ప్రభుత్వానిదే బాధ్యత

మొదటిపేజీ తరువాయి

ఈరోజు జరిగిన ఈ ఘటన. గతంలో తిరుపతిలో జరిగిన తొక్కిసలాట. ఏది చూసినా.. ఈ ప్రభుత్వాన్ని ఒక్కటే అడుగుతున్నాను.

ఏరోజు చందనోత్సవం జరుగుతుంది?. ఏరోజు వైకుంఠ ఏకాదశి అనేది ప్రభుత్వానికి తెలియదా? ఆయా రోజుల్లో లక్షల మంది భక్తులు వస్తారని కూడా తెలుసు. అయినా నిర్లక్ష్యంతో పలువురి ప్రాణాలు బలిగొన్నారు. తిరుపతిలో ఆరుగురిని పొట్టన పెట్టుకున్నారు. భద్రతా సిబ్బందిని చంద్రబాబు కుప్పం పర్యటనకు పంపారు. వైకుంఠ ఏకాదశి రోజున స్వామి వారి దర్శనం టోకెన్ల కోసం పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన భక్తులందరినీ ఒక పార్కులో ఉంచి, ఒకేసారి వదలడంతో తిరుపతిలో తొక్కిసలాట జరిగింది. ఆ దుర్ఘటనలో ఆరుగురు మరణించారు.

అడుగడుగునా నిర్లక్ష్యం. లేని ఏర్పాట్లు:

ఈరోజు ఇక్కడ చందనోత్సవం రోజు లక్షల మంది భక్తులు వస్తారు. అప్పన్నస్వామి నిజరూప దర్శనం కోసం వస్తారని తెలిసినా, ఏర్పాట్లు దారుణంగా ఉన్నాయి. కనీసం తాత్కాలిక టాయిలెట్లు కూడా లేవు. చివరకు క్యూలైన్లలో మంచినీటి సదుపాయం కూడా కల్పించలేదు.

నాసిరకంగా గోడ నిర్మాణం:

ఇక ఘటన జరిగిన స్థలం చూస్తే.. ఆరు రోజుల క్రితం గోడ కట్టడం మొదలు పెట్టారు. రెండు రోజుల క్రితం పనులు పూర్తి చేశారు. 20 మీటర్ల పొడవు గోడ. అంటే దాదాపు 70 అడుగుల గోడ. ఎత్తు 10 అడుగులు. నాలుగు రోజుల్లో గోడ కట్టారు. ఎక్కడా కాలమ్స్ లేవు. రీఇన్‌ఫోర్స్‌డ్ కాంక్రీట్ గోడ కట్టాలి. దానికి టెండర్లు పిలవలేదు.

మంత్రుల పర్యవేక్షణ అంటారు. 5గురు సభ్యుల కమిటీ పర్యవేక్షణ అంటారు. కనీసం టెండర్లు కూడా పిలవకుండా పని ఎలా ఇచ్చారు? నాలుగు రోజుల్లోనే అంతపెద్ద గోడ ఎలా కట్టారు?.

టెండర్లు పిలవకుండానే గోడ నిర్మాణం:

చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది అవుతోంది. చందనోత్సవం ఎప్పుడు జరిగేది మీకు తెలియదా? అది తెలిసినప్పుడు, ఈ గోడ నిర్మాణం ముందే ఎందుకు చేయలేదు?

ఇదే చంద్రబాబునాయుడుగారిని అడుగుతున్నాను. కేవలం ఆరు రోజుల క్రితం గోడ పనులు మొదలుపెట్టి, రెండు రోజుల క్రితం పూర్తి చేశారు. అంత ముఖ్యమైన పనిని ఎందుకంత ఆలస్యం చేశారు? కనీసం టెండర్లు కూడా పిలవకుండా, ఇష్టం వచ్చినవారికి అప్పగించడం ధర్మమేనా?.

70 అడుగుల గోడ. 10 అడుగుల ఎత్తు. కనీసం కాలమ్స్ కూడా లేకుండా ఫ్లైయాష్ ఇటుకలతో కట్టడం ఎంత వరకు సబబు?. రీఇన్‌ఫోర్స్ కాంక్రీట్‌తో కట్టకపోతే, గోడ ఎలా నిలబడుతుంది?. రెండు రోజుల క్రితమే గోడ నిర్మాణం పూర్తైంది. అది తెలిసి కూడా, ఆ గోడ పక్కనే అంత మంది భక్తులను ఎలా నిలబెట్టారు?. కొత్త గోడ అని తెలుసు. అయినా ఎలా భక్తులను గోడ పక్కన నిలబెట్టారు?.

వరసగా దుర్ఘటనలు:

తిరుపతిలో గతంలో ఎన్నడూ తొక్కిసలాట జరగలేదు. కానీ, గత జనవరిలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు చనిపోయారు. నిర్లక్ష్యానికి ప్రతీకగా ఇక్కడ ఏడుగురు చనిపోయారు. ఇటీవలే శ్రీకూర్మం గుడిలో తాబేళ్లు చనిపోవడం చూశాం. టీటీడీ గోశాలలో ఏ విధంగా గోవులు చనిపోయాయో చూశాం. కడప జిల్లాలో కాశినాయన ఆశ్రమంలో కలెక్టర్ స్వయంగా బుల్డోజర్లతో కూల్చారో చూశాం. కేవలం ఈ 11 నెలల కాలంలో చంద్రబాబు హయాంలో జరుగుతున్న ఘటనలు. వ్యవస్థలపై ఆయన చూపుతున్న అశ్రద్ధకు ఇవన్నీ నిదర్శనం.

తూతూ మంత్రంగా విచారణలు: చంద్రబాబునాయుడుగారిది ప్రతిదీ పబ్లిసిటీ. ఎప్పుడూ డైవర్షన్ పాలిటిక్స్. గతంలో కూడా గోదావరి పుష్కరాల్లో ఆయన పబ్లిసిటీ పిచ్చికి 29 మంది చనిపోయారు. ఏ ఘటన జరిగినా, ఆ తర్వాత వస్తాడు. ఎంక్వైరీ కమిషన్ అంటాడు, కానీ, ఎక్కడా ఏ చర్య ఉండదు. ఎందుకంటే వాటిలో ఆయనే దోషి కాబట్టి. తిరుపతి తొక్కిసలాట జరిగిన తర్వాత ఎంక్వైరీ అన్నాడు. ఏం చేశాడు? ఎస్పీని ట్రాన్స్‌ఫర్ చేసి, ఇంకా మంచి పోస్టింగ్ ఇచ్చాడు.సుబ్బారాయుడు అనే అధికారి చంద్రబాబు మోచేతి నీళ్లు తాగుతారు.ఎక్కడైనా తప్పు జరిగితే, కఠిన చర్యలు ఉండాలి. అధికారుల యూనిఫామ్ విప్పించాలి. కానీ, చంద్రబాబు ఏం చేసినా, ప్రతిదీ డైవర్షనే.

మంత్రుల బాధ్యతా రాహిత్య మాటలు:


ఈ ఘటన జరిగిన వెంటనే మంత్రులు ఇచ్చిన స్టేట్‌మెంటు చూస్తే..

ఈ గోడ ఎవరి హయాంలో కట్టారు? కాంట్రాక్టర్ ఎవరో తెలుసుకుని, కఠిన చర్య తీసుకుంటాం అన్నారు. కానీ, ఈ గోడ కట్టింది వారి హయాంలోనే అని తెలిశాక, ఆ గోడ ఎలా కట్టారో? ఏ మెటీరియల్‌తో కట్టారో తమకేం తెలుసని మాట మార్చారు.

అన్నీ తెలిసి కూడా కొత్త గోడ పక్కన భక్తులను ఎలా నిలబెట్టారు? అంటే ప్రతి చోటా నిర్లక్ష్యమే స్పష్టంగా కనిపిస్తోంది.

కోటి చొప్పున ఇవ్వాలి:

ఇక్కడికి నేను వస్తున్నానని తెలిసి, ఇక్కడ చనిపోయిన వారి కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం ప్రకటించారు. గతంలో విశాఖలో ఎల్జీ పాలిమర్స్‌లో దుర్ఘటన జరిగితే, సీఎంగా ఉన్న నేను, చనిపోయిన వారి కుటుంబాలకు కోటి చొప్పున ఇచ్చాం. ఇప్పుడు ప్రభుత్వం తప్పిదం వల్ల ఈ ఘటన జరిగితే, ప్రభుత్వం ఏం చేస్తోంది? వారికి తగిన పరిహారం ఎందుకు ఇవ్వడం లేదు?. అందుకే వారు (ఈ ప్రభుత్వం) ఇచ్చినా, ఇవ్వకపోయినా, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత, గుర్తు పెట్టుకుని, ఆ బ్యాలెన్స్ రూ.75 లక్షలు కచ్చితంగా ఇస్తాం. ఇదే నా మాట. గోడ కూలేటప్పుడు ఫ్లెక్సీ మాదిరిగా ఊగిందట. 70 అడుగుల పొడవు. 10 అడుగుల ఎత్తు గోడ. నాసిరకం పనులు. వీటిపై అందరూ ఆలోచించాలి. సీఎం చంద్రబాబుగారు కూడా మానవతా దృక్పథంతో ఆలోచించాలి. మృతుల కుటుంబాలకు కోటి చొప్పున పరిహారం ఇవ్వాలి. ఇంకా మంత్రులు, అధికారులు, ఆలయాన్ని నడిపే బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అప్పుడే ఇలాంటి ఘటనలు పునరావృతం కావని వైయస్ జగన్ స్పష్టం చేశారు.



### నువ్వుల రేవు గ్రామములో తెలుగుదేశం కమిటీ ఏర్పాటు

ప్రజాభూమి పలాస:

ఈ రోజు నువ్వలరేవు గ్రామంలో మన తెలుగు దేశం పార్టీ మన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం మరియు గౌరవ నీయులు మన శాసన సభ్యులు గౌతూ శిరీష అక్క ఆదేశం మేరకు క్లస్టర్ ఇంచార్జీ కణితి సురేష్ చౌదరి ఆధ్వర్యంలో మన నువ్వలరేవు గ్రామంలో తెలుగు దేశం పార్టీ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో అధ్యక్షుడు గా బైనపల్లి వెంకటేష్ ఉపాధ్యక్షుని గా బెహర చొంపమ్మా మరియు కార్యదర్శిగా బైనపల్లి ఈశ్వర్ రావు మరియు కార్యనిర్వహకార్యదర్శి లుగా బైనపల్లి లోకనాథం నియమించడం జరిగిం

# సింహాచలం చందనోత్సవం ఏర్పాట్లు ల్లో మరోసారి ఫెల్యూర్

ప్రజా భూమి విశాఖపట్నం,




సింహాచలం చందనోత్సవం ఏర్పాట్లు ల్లో మరోసారి ఫెల్యూర్అయిన అధికారులుఅప్పన్న కొండ పై అపశ్రుతి తో ఏడుగురు నిండు ప్రాణాలు బలి..!తక్కువ ఫ్రీ బస్సులు పెట్టి భక్తుల కు నరకయాతన చూపించిన అధికారులుగంటల తరబడి బిఆర్టిస్ రోడ్డు ల్లో ట్రాఫిక్ జామ్బస్సు ల్లో కిక్కిరేసిన జనం..కొండ పైకి విచ్చలవిడిగా కారు పాస్‌లు మంజూరు చేసిన అధికారులు చందనోత్సవం వివిఐపీ లకే అన్నట్లుగా విధులు నిర్వహించిన అధికారులుసామాన్యుల కు తప్పని తిప్పలు సింహాచలం చందనోత్సవం కి మరోసారి అప్రతిష్ఠ అధికారుల ప్లానింగ్ వ్యూహం అట్రా ప్లాప్..!

# మంత్రుల పైన దేవస్థానం ముఖ్య అధికారుల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని మాజీ ముఖ్యమంత్రి జగన్ డిమాండ్

ప్రజా భూమి విశాఖపట్నం,



లక్షల మంది భక్తులు వస్తారని తెలిసిన భద్రత ఏర్పాట్లు నిర్లక్ష్యం వహించారని గతంలో తిరపతి సంఘటన నేడు సింహాచలం సంఘటన ఇదే కోవలో కనిపిస్తుందని వైయస్ జగన్ ఆరోపించారు. వారం రోజుల క్రితం గోడ కట్టి మొదలు పెట్టారని రెండు రోజుల క్రితం పూర్తి చేశారని పది అడుగులు ఎత్తు 70 అడుగులు వెడల్పు నిర్మాణం చేసిన ఎక్కడ నిబంధనలు పాటించలేదని ఆరోపించారు. కాంక్రీట్ గోడ నిర్మించవలసిన చోట ఇటుకులతో నిర్మించి టెండర్లు లేకుండా అవినీతికి పాల్పడ్డారని అన్నారు. చందనోత్సవం ఎప్పుడు జరుగుతుందో చంద్రబాబుకు తెలియదా అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనడానికి ఇదొక సంఘటన కనిపిస్తుందని అన్నారు

# ఘనంగా మహాకవి శ్రీశ్రీ జయంతి వేడుకలు


ప్రజాభూమి,తిరుపతి




విప్లవ రచయితగా అభ్యుదయ వాదిగా తెలుగు సాహిత్యానికి దశను దిశన మార్చిన కొద్దిమంది రచయితల్లో శ్రీశ్రీ ఒకరని రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి అన్నారు. బుధవారం మహాకవి శ్రీశ్రీ 115 వ జయంతి వేడుకలను తిరుపతిలోని రాయలసీమ రంగస్థలి కళాకారులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ శ్రీశ్రీ రచించిన మహా ప్రస్థానం కవితా సంకలనం ఇప్పటికీ ఎవర్ గ్రీన్ పుస్తకంగా ఉందని కొనియాడారు. అతి తక్కువ అక్షరాలతో మహా శబ్దాన్ని సృష్టించగల దిట్ట శ్రీ శ్రీ అని చెప్పారు. ముఖ్యంగా ఆయన రచనలు పీడిత ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చాయని గుర్తు చేశారు. ఆయన రచించిన తెలుగువీర లేవరా సినీ గేయానికి జాతీయ అవార్డు దక్కిందని తెలియజేసారు. తెలుగు సాహిత్యాన్ని శ్రీశ్రీ ముందు, శ్రీశ్రీ తర్వాత అన్న విధంగా ప్రభావితం చేసిన రచయిత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కె ఎన్ రాజా, మిమిక్రీ ఆర్టిస్ట్ శాంబోలా హరినాథ్ కన్నప్ప గారి కేశవరెడ్డి చంద్రబాబు నాయుడు విద్వాన్ కస్పా పద్మనాభం తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి వాసు సుబ్రమణ్యం గురునాథ నాయుడుగురుస్వామి హరినాథ్, పాల్గొన్నారు.

# అప్పన్న ఆలయంలో గోడ కూలిన ఘటన బాధాకరం

ప్రజాభూమి, అనంతపురము



సింహాచలం వరాహ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో జరిగిన గోడ కూలిన ఘటన ఎంతో బాధాకరమని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ బుధవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. "ఈ దుర్ఘటనలో భక్తులు ప్రాణాలు కోల్పోయిన వార్త నాకు తీవ్ర విచారం కలిగించింది. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు భగవంతుడు ఆధ్యాత్మిక బలాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను" అని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎలాంటి ఇబ్బందులు లేకుండా పీఎం పర్యటనకు ఏర్పాట్లు

**- పటిష్ట సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం**

**- రాష్ట్ర వ్యవసాయ, సహకారం, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

ప్రజాభుమి ప్రతినిధి,విజయవాడ:

ఈ నెల 2న అమరావతి రాజధాని పునః ప్రారంభ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు గౌరవ ప్రధానమంత్రి రానున్న నేపథ్యంలో అధికారులు, ప్రజాప్రతినిధుల పటిష్ట సమన్వయంతో కార్యక్రమానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకారం, మార్కెటింగ్, పశుసంరక్షణ, డెయిరీ డెవలప్‌మెంట్, మత్స్య శాఖామంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.

బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తదితరులు సమావేశమై కార్యక్రమానికి చేస్తున్న ఏర్పాట్లపై చర్చించారు. బహిరంగ సభ వేదిక వద్దకు చేరుకునేందుకు అందుబాటులో ఉన్న మార్గాలు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు చేస్తున్న ఏర్పాట్లు, అతిథులకు వసతి, ప్రయాణ ఏర్పాట్లు తదితరాలపై సమావేశంలో చర్చించారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా, మంత్రివర్గ కమిటీ సూచనలు తదితరాల ఆధారంగా చేస్తున్న పనులు ఏ దశలో ఉన్నాయో పరిశీలించారు. ఎన్‌టీఆర్ జిల్లాతో పాటు పొరుగు జిల్లాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు రానున్నారని.. విజయవాడ అర్బన్ పరిధిలోని మూడు నియోజకవర్గాల నుంచి దాదాపు 20 వేలు మంది చొప్పున కార్యక్రమానికి హాజరుకానున్న నేపథ్యంలో వారికి ఇబ్బంది లేకుండా చేస్తున్న ఏర్పాట్లపై చర్చించారు. అదేవిధంగా తిరువూరు, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల నుంచి వచ్చే వివిధ రంగాలకు చెందిన వారికి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని, ఇందుకు ప్రత్యేకంగా నియమించిన లైజనింగ్ అధికారులు దృష్టిపెట్టాలని ఆదేశించారు. వేసవి నేపథ్యంలో తాగునీటిని అందుబాటులో ఉంచడంతో పాటు ఎక్కడికక్కడ వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ ద్వారా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, నోడల్ అధికారులు, ప్రోటోకాల్ లైజనింగ్ అధికారులు, రూట్ అధికారులు, హెూటల్ లైజనింగ్ అధికారులు తదితరులు ప్రణాళిక ప్రకారం విధులు నిర్వర్తించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం: మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల నష్ట పరిహారం

## హెూంమంత్రి అనిత

ప్రజా భూమి విశాఖపట్నం,

సింహాచలంలో గోడ కూలిన సంఘటనపై ఏపీ హెూంమంత్రి అనిత తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సంఘటన అనంతరం హుటాహుటిన రంగంలోకి దిగి సహాయక చర్యల్ని ఆమె ముమ్మరం చేశారు. బుధవారం తెల్లవారుజామున మృతదేహాల్ని వెలికి తీసేందుకు మంత్రే స్వయంగారంగంలోకి దిగారు. అంతేకాకుండా సమన్వయం చేస్తూ సహాయక చర్యల్ని ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశాలిస్తూ వచ్చారు. ఆమె కూడా జిల్లా యంత్రాంగంతో కలిసి పనుల్ని స్వయంగా పర్యవేక్షించారు. క్షతగాత్రుల్ని ఆస్పత్రులకు తరలించడం, మెరుగైన వైద్యం అందించాలని జిల్లా వైద్యాధికారులకు ఆదేశించడం వంటివి చేసి, బాధిత కుటుంబ సభ్యుల్లో ఆమె భరోసా నింపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నారా లోకేష్ ఆదేశాలతో ఎప్పటికప్పుడు పనుల్ని వేగవంతం చేశారు. సీఎం టెలికాన్ఫరెన్స్‌నూ ఈ ఘటనపై అనిత పూర్తి వివరాలు తెలియజేశారు. సింహాచలం చందనోత్సవం బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని



హెూంమంత్రి వంగలపూడి అనిత హామీ ఇచ్చారు. చందనోత్సవంలో గోడ కూలిన దుర్ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాల్ని బుధవారం హెూంమంత్రి పరామర్శించారు. ఉదయం నుంచి కేజీహెచ్ మార్చురీ వద్దే ఉండి మృతుల కుటుంబాలకు ధైర్యం చెబుతూ ఓదార్చారు. ఎట్టకేలకు మృతుల కుటుంబాల అంగీకారం మేరకు పోస్టుమార్టం జరిగేలా మార్గం సుగమం చేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ దుర్ఘటనకు సంబంధించి మృతుల కుటుంబాలకు రూ.25లక్షల నష్ట పరిహారం, ఒకరికి ప్రభుత్వం తరపున ఉద్యోగం ఇప్పిస్తామని ప్రకటించారు.
వాస్తవానికి ఈ పరిహారం బుధవారమే చెల్లించేవారమని,



అయితే జిల్లా కలెక్టర్, దేవదాయశాఖ కమిషనర్ చందనోత్సవం పనుల్లో తీరికలేకుండా నిమగ్నం కారణంగా వీలు కాలేదని మంత్రి అనిత స్పష్టం చేశారు. చందనోత్సవంలో అధికార యంత్రాంగంతో కలిసి ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా దుర్ఘటన జరగడం చాలా బాధాకరమన్నారు. ప్రమాదానికి గల కారణాలపై ఇప్పటికే ముగ్గురితో త్రిసభ్య కమిటీ వేశామని, కమిటీ నివేదిక వచ్చాక ప్రమాదానికి కారణమైన, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అనిత పేర్కొన్నారు. అదే విధంగా మృతదేహాల్ని తరలించేందుకు మహా ప్రస్థానం వాహనాల ఏర్పాట్లను ప్రభుత్వమే పర్యవేక్షిస్తోందన్నారు.

# ఆరోగ్య సమస్యలు లేకుండా రిటైర్డ్ కావడం అదృష్టం

**- అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి**

**- పదవీ విరమణ పొందిన ఎస్టీ ఎస్ఐ గురుమూర్తికి ఘనంగా సన్మానం**

ప్రజాభూమి, అనంతపురము

ఆరోగ్య సమస్యలు లేకుండా రిటైర్డ్ కావడం అదృష్టమని అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి అభిప్రాయపడ్డారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పదవీ విరమణ పొందిన ఎస్పీ ఎస్ఐ గురుమూర్తికి బుధవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలోని పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి పదవీ విరమణ పొందిన ఎస్ఐ గురుమూర్తికి శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ గారు మాట్లాడుతూ, ఎస్ఐ గురుమూర్తి పోలీసు శాఖలో అంకితభావంతో విశేష సేవలు అందించారన్నారు. క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వహించడంతో పాటు, ప్రజలకు అహర్నిశలు సేవలు అందించారని ప్రశంసించారు. పోలీసు ఉద్యోగం ఒత్తిడితో కూడుకున్నదైనా, సమాజ



రక్షణ కోసం సేవ చేయడం గొప్ప గౌరవంగా అభివర్ణించారు. పదవీ విరమణ పొందిన ఎస్ఐ సుమారు 35 సంవత్సరాలకు పైగా వివిధ హెూదాల్లో విధులు నిర్వహించి, పోలీసు శాఖకు విశేష సేవలు అందించారని గుర్తు చేశారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా పదవీ విరమణ చేస్తుండటం సంతోషమన్నారు. కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అలాగే, అవసరమైనప్పుడు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సి.ఐలు ధరణీకిశోర్, క్రాంతికుమార్, ఎస్పీ ఎస్సైలు చౌదరి, వెంకటకృష్ణ, ఎస్పీ సిబ్బంది, పదవీ విరమణ పొందిన ఎస్ఐ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నిట్టూరు గ్రామస్తులు కలిసికట్టుగా, స్వేచ్ఛగా జీవించాలి- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.

**- పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా యల్లనూరు మండలంలోని 85.నిట్టూరు గ్రామంలో పర్యటించిన జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, అధికారులు**

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

నిట్టూరు గ్రామస్తులు కలిసికట్టుగా, స్వేచ్ఛగా, శాంతియుతంగా జీవించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. పిలుపునిచ్చారు. బుధవారం పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా యల్లనూరు మండలంలోని 85.నిట్టూరు గ్రామంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ., అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, తదితరులు పర్యటించి గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి నెలా జిల్లాలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని అక్కడ పౌరహక్కుల దినోత్సవం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఆయా శాఖల అధికారులు, పోలీసు వారు పాల్గొంటారన్నారు. గ్రామంలో పరిస్థితులు ఎలా ఉన్నాయి అనేది నేరుగా మాట్లాడుకోవాల్సిన అంశమని, రాజ్యాంగం చెప్పినటువంటిది గ్రామగ్రామాన, వార్డుల్లో అదే జరుగుతోందా, అలా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలో ప్రివెన్షన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పోలీస్ స్టేషన్ వారిగా వివరాలు సేకరించాలని సోషల్ వెల్ఫేర్ డిడి ని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ వారిగా, మండల వారీగా కేసుల వివరాలు సేకరించి ఏ మండలంలో ఎక్కువ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయో ఆ మండలానికి తాను, జిల్లా ఎస్పీ వెళ్లడం జరుగుతుందన్నారు. సమస్యాత్మక గ్రామానికి వెళ్లి ఎందువల్ల అక్కడ గొడవలు జరుగుతున్నాయనేది మాట్లాడుకుందామని, గ్రామంలో రచ్చబండపై తాము కూర్చుంటామని, అధికారికంగా ఏమైనా పనులు చేయాల్సి ఉంటే తాము చేస్తామని, లేదా పెద్దవాళ్లు మాట్లాడుకోగలిగి సమస్యలు పరిష్కరించుకుం



టారా అంటే అది చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాన్ని చాలా సీరియస్ గా తీసుకుందన్నారు. ప్రతి గ్రామంలోనూ స్మశాన వాటిక ఉండాలన్నారు. గ్రామంలో వివిధ కులాల నమ్మకాలను గౌరవిస్తూ స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించడం చేయాలని ఆర్డీఓకు సూచించారు. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేసే ప్రయత్నం చేస్తామన్నారు. ఎస్సీ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి పరిష్కరించాలన్నారు. గ్రామంలో ఎస్సీలు, ఎస్టీ తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించాలన్నారు. వెనుకబడిన కులానికి సంబంధించిన వారు చదవడానికి ఆర్థిక స్తోమత లేకపోతే వారికి అనంత ఆణిముత్యాలు కార్యక్రమం కింద ఆర్థిక సహాయం అందిస్తామని, నైపుణ్యం ఉన్నవారు ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సెల్ కు ప్రత్యేక డిఎస్పిని నియమించాలని కోరారు. పౌర హక్కులు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. డివిఎంసి మెంబర్లు ఇమామ్, ఎల్లన్న మాట్లాడుతూ, గ్రామంలో కులమతాలు పాటించకుండా అందరూ కలిసి శాంతిని కాపాడాలన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు ఎస్సీ, ఎస్టీలకు సమానంగా పాటించాలని, ఎస్సీ కాలనీలో నీటి సమస్య ఉందని, వాటర్ ట్యాంక్ నిర్మించాలని, స్మశాన వాటికకు రహదారి ఏర్పాటు చేయాలని కోరారు. ఆర్డీఓ కేశవనాయుడు మాట్లాడుతూ,



గ్రామంలో కొన్ని భూ సమస్యలు ఉన్నాయని, వాటిని చట్ట ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ తదితరులు గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలోని బాలరాజు భార్యపుష్పలత ఇంటికి వెళ్లి గ్రామంలో ఎన్ని ఏళ్ల నుంచి ఉంటున్నారు, అందరూ కలిసిమెలిసి ఉంటు న్నారా, సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలను బాగా చదివించాలని సూచించారు. వారింట్లో మంచినీరు తాగారు. తదనంతరం గ్రామంలోని వీధుల్లో తిరిగారు. గ్రామంలో మురుగునీరు రోడ్లపై ప్రవహించకుండా సిసి డ్రైన్ నిర్మించాలని ఎంపీడీవోను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విలేజ్ ప్లాన్ చూసి ఎవరెవరు రోడ్డును ఆక్రమించు కున్నారు చూసుకుని సర్వే చేసి తొలగించాలని, ఇందుకు అందరూ సహకరించాలన్నారు. ఆ తర్వాత గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీఓ కేశవనాయుడు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ శారద, ఎంపిటిసి శ్రీదేవి, ఎంపీపీ పూజారి గంగాదేవి, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, డిటిడబ్ల్యువో రామాంజనేయులు, డివిఎంసి మెంబర్లు ఇమామ్, ఎల్లన్న, తహసిల్దార్ శేషారెడ్డి, ఎంపీడీవో వాసుదేవ రెడ్డి, వీఆర్వో వినోద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ లో భాగంగా క్రీడా కోటా నోటిఫికేషన్ విడుదల

**మెగా డీఎస్సీలో 421 ప్రభుత్వ పాఠశాల ఉద్యోగాలు క్రీడా కోటా కింద భర్తీ.**

**రాత పరీక్ష లేకుండా సీనియర్ క్రీడా విభాగం మెరిట్ ఆధారంగా ఎంపిక**

**స్పోర్ట్స్ కోటా కింద అర్హులైన అభ్యర్థులు మే 2 నుండి 31వ తేదీ లోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి**

**క్రీడా శక్తిని సమాజాభివృద్ధికి వినియోగించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,

ప్రజాభుమి ప్రతినిధి,విజయవాడ:

క్రీడల ద్వారా యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదుగుతారు. ఇది ఒక సమర్థ సమాజ నిర్మాణానికి మూలస్తంభం. ఈ విషయాన్ని ముందుగానే గుర్తించి రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి దిశానిర్దేశం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రీడాప్రాధికార సంస్థ మెగా డీఎస్సీ-2025 లో భాగంగా 3శాతం క్రీడా కోటా నోటిఫికేషన్ ను విజయవాడలోని శాప్ ప్రధాన కార్యాలయం లో బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారుల ప్రతిభకు న్యాయమైన గుర్తింపు ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలలో ముఖ్యమైనదన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అర్హత కలిగిన క్రీడాకారులకు 3% హారిజాంటల్ రిజర్వేషన్ కల్పిస్తూ, ప్రభుత్వ ఉద్యోగాల్లో అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి వివరించారు.

మెగా డీఎస్సీ లో విడుదల చేసిన 16,347 పోస్ట్ ల్లో క్రీడా కోటా క్రింద 421 పోస్టులను స్పోర్ట్స్ కోటా క్రింద కేటాయించడమైనది మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. స్పోర్ట్స్ కోటా కు ఎంపికను పారదర్శకతకు పెద్దపీట వేస్తూ నిష్పక్షపాతంగా కేవలం అర్హులందరికీ న్యాయం జరిగిలా చర్యలు తీసుకున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో క్రీడాకారులను కనీసం పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత క్రీడాకారులకు 3 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించామన్నారు. అలాగే ప్రతిభ చూపిన క్రీడాకారులకు ఇన్సెంటీవ్ లు అందిస్తామని తెలిపారు. ఫేక్ సర్టిఫికెట్లపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. మెగా డీఎస్సీకి అర్హులైన క్రీడాకారులు మే 2 నుండి మే 31 వరకు %https://sports.ap.gov.in, https://sportsdsc.apcf-ss.in% వెబ్‌సైట్లలో ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.

మెగా డీఎస్సీలో క్రీడా కోటా క్రింద ప్రభుత్వ, జడ్పీ, ఎంపీపీ పాఠశాలల్లో 333 పోస్టులు, మున్సిపల్, కార్పొరేషన్ పాఠశాలల్లో 30 పోస్టులు, ఏపీ ట్రైబల్ వెల్ ఫేర్ ఆశ్రమ్ పాఠశాలల్లో 22 పోస్టులు, ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 2 పోస్టులు, ఏపీ మోడల్ పాఠశాలల్లో 4 పోస్టులు, ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 7 పోస్టులు, ఏపీ గురుకుల వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 23 పోస్టులు కేటాయించినట్లు వివరించారు.

క్రీడలలో ప్రతిభ చూపిన యువతకు ఇది ఒక అపూర్వ అవకాశం. స్థిరమైన జీవితం, గౌరవం, ఉద్యోగ భద్రత లభించేందుకు ఇది మార్గం" అని మంత్రి రాంప్రాసాద్ రెడ్డి తెలిపారు.

## శ్రీ రమా సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



ప్రజాభూమి,బుట్టాయగూడెం

మండలంలోని లక్ష్మ్ముడుగూడెం పంచాయతీ కొమ్ముగూడెం శివారు కుమ్మరి గట్టు వద్ద విజయ గణపతి ఆలయ ప్రాంగణంలో శ్రీ రమా సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి ఆలయ భూమిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగినది. గ్రామ పురోహితుడు అనిపెద్ధి రామకృష్ణ శర్మ వేదమంత్రోచ్చారణల మధ్య స్థలదాతలు ఆలపాటి దుర్గారావు, అనంతకోటి సత్యవాణి దంపతులచే వాస్తు పూజ, భూమిపూజ, శంకుస్థాపన తదితర కార్యక్రమాలను నిర్వహింప చేశారు. ఈ సందర్భంగా పోలవరం నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ మాట్లాడుతూ ఆలయాలు సామాజిక ధర్మ వికాస కేంద్రాలుగా వర్ధిల్లాలని, ఆలయాలను కేంద్రాలుగా చేసుకుని పలు సామాజిక కార్యక్రమాలను రూపొందించుకోవాలని అన్నారు. ఆధ్యాత్మికతతో పాటు వ్యక్తిత్వ వికాసం, రుజువర్తన అలవర్చుకోవడానికి ఆలయాలు తోడ్పడతాయని తెలిపారు. క్రమం తప్పకుండా ఆలయ దర్శనం ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. భక్తుల పెద్ద సంఖ్యలో హాజరై శంకుస్థాపన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ, అన్నప్రసాద వితరణ జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, పోలవరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు, మొడియం శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బొల్లిన నిర్మల కిషోర్, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుడు పెనుగుర్తి సోంబాబు జనసేన పార్టీ నాయకుడు బేతిన శ్రీనివాస్, ఎంట్రప్రగడ సురేంద్ర, దొమ్మేటి లక్ష్మీ జనార్ధన్, కోసూరి నరేష్, ఉమ్మడివరపు నాగరాజు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబానికి కృష్ణార్జున ఫౌండేషన్ నిత్యవసర సరుకులు వితరణ.



ప్రజాభూమి, వి.ఆర్.పురం.

మండలంలోని "చొక్కనపల్లి 'గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో తోడం రాంబాబు ఇల్లు దగ్ధమైంది. ఈ ప్రమాదంలో సర్వం కోల్పోయిన అగ్ని బాధిత కుటుంబానికి కృష్ణార్జున ఫౌండేషన్ అధ్యక్షుడు కాకునూరు కృష్ణార్జునరావ్ బియ్యం, దుప్పట్లు, బకెట్, చాప, నూనె బాటిల్, సబ్బులు, కూరగాయలు మొదలైన నిత్యవసర సరుకులను ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఉప సర్పంచ్ తోడం బూబమ్మ మాట్లాడుతూ మారుమూల గ్రామమైన మా 'చొక్కనపల్లి' గ్రామానికి వచ్చి అగ్ని బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు అందించడం అనేది చాలా గొప్ప విషయమనీ,మా గ్రామం తరపున కాకునూరు కృష్ణార్జున రావు కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద తోడం రాజు, పులి ధర్మరాజు, వార్డ్ మెంబర్ గొంది ధారయ్య, తోడం అనీలు, తోడం మంగమ్మ, తోడం సీతారామరాజు, నోముల శ్రీనివాసరావు, బాగుల శ్రీనివాసరావు, గొల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మొద్దులగూడెం (తోటపల్లి)లో త్రాగునీటి పథకం పని చేయక తీవ్ర ఇబ్బందులు





ప్రజాభూమి, వి.ఆర్.పురం.

రాజుపేట గ్రామపంచాయతీ మొద్దులగూడెం తోటపల్లి ఆర్డబ్ల్యూఎస్ త్రాగునీటి ట్యాంక్ ఈనెల 18వ తేదీ నుండి వాటర్ ట్యాంక్ నందు నీళ్లు రావతమిలేదని, నీళ్ళు ఎక్కె పైపులు కన్నాలు పడి నీళ్లు మొత్తం కిందే కారిపోతున్నాయి అని, దీంతో గ్రామస్తులు నానా అవస్తలు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కుంజా రమేష్ అన్నారు. ఈసందర్భంగా బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఈ రక్షిత మంచి నీటి పథకం గురించి సంబంధిత అధికారులకు ఎన్నో మార్లు మోటర్ ఆపరేటర్ చెప్పిన పట్టించుకోవడం లేదని, అలాగే గత సంవత్సరం జె ల్ జీవన్ మిషన్ కింద పది లక్షలు రూపాయలు ఖర్చుపెట్టి పైపులైను వేశారు, బోరు వేసి మోటారు వేసి వదిలేశారు ఒక్కసారి కూడా చుక్క మంచి నీళ్లు రాలేదు కానీ బోరు లో వాటర్ ఉన్నాయా అని జ్వాలజిస్టు ని ఛూపించ లేదు చూడకుండా వర్షాకాలంలో వచ్చి చూసి చూడనట్టుగా బోరు వేసి బిల్లులు మాత్రం దండుకున్నారనీ ఆయన ఆరోపించారు. మంచి నీళ్లు అందించకుండా వదిలేశారు ఈ విషయాన్ని చాలా సార్లు అడగగా సమ్మర్ సీజన్ వచ్చాక చూద్దాంలే అని రాజుపేట గ్రామపంచాయతీ సెక్రెటరీ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ చెప్పారు, కానీ ఇప్పటివరకు చూసిన పాపన పోలేదు బోరు వెయ్యలేదనీ ఆయన వాపోయారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు స్పందించి మా గ్రామానికి వెంటనే మంచినీళ్లు అందించవలసిందిగా కోరుతున్నాం, లేనియెడల పంచాయితీ కార్యాలయాన్ని నీళ్ల బిందెలతో ముట్టడి చేయటం జరుగుతుందని పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదం ఇరువురు మృతి




ప్రజాభూమి, వి.ఆర్.పురం.

మంగళవారం మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం సాయంత్రం రామవరం పంచాయతీకి చెందిన కారం చంద్రయ్య మరియు మడకం నరేష్ గ్లామర్ బండి మీద వీఆర్పురం క్రికెట్ మ్యాచ్ ఆడి తిరిగి శబరి రాయి గూడెం వెళ్తుండగా,శబరి రాయి గూడెం గ్రామ సమీపాన ఐదున్నర గంటలకు ఎదురుగా బజాజ్ మ్యాక్సీ ఆటో వచ్చి డికోనటం వల్ల, టువిలర్ పై వస్తున్న ఇద్దరు వ్యక్తులకు బలమైన రక్తం గాయాలు తలపై ఇవ్వడం జరిగిందనీ అన్నారు. దీంతో మడకం నరేష్ చింతూరు హాస్పిటల్ లోనూ, కారం చంద్రయ్య భద్రాచలం హాస్పిటల్ లోను మృతి చెంది నట్లు ఎస్ ఐ తెలిపారు. దీనిపై స్థానిక వీఆర్పురం పిఎస్ లో బుధవారం రిపోర్టు అవ్వగా, దర్యాప్తు చేసి చింతూరు ఏరియా హాస్పిటల్ నందు పోస్టుమార్టం నిర్వహించి, మృత దేహాలను బంధువులకు అప్పచెప్పినట్లు ఆయన పేర్కొన్నారు.

## కార్మిక కర్షకులకు 139 వ మేడే శుభాకాంక్షలు..

**- కార్మిక లోకం సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం..**

**- కార్మిక సంఘాల నాయకులు, ఆర్టీసీ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు వెల్లడి..**



ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి

రాష్ట్రంలోని కార్మికులు, కర్షకులు, శ్రామికులు తమ శ్రమను ధారపోస్తూ దేశ, రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములుగా పని చేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నారని కార్మిక సంఘాల నాయకులు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు తెలిపారు. ఉత్పత్తి, సేవారంగాలను బలోపేతం చేసే దిశగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానమని అన్నారు. తిరిగి కార్మికుల, పేదల జీవితాల్లో వెలుగు నింపుతుందన్నారు. ఈ సందర్భంగా 139 వ మేడే సందర్భంగా కార్మిక, శ్రామిక, కర్షక లోకానికి రెడ్డి అప్పల నాయుడు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కార్మికులు సంక్షేమంతో వర్ధిల్లినప్పుడే సమాజ ప్రగతి సాధ్యమవుతుందన్నారు. పరిశ్రమలే రాష్ట్ర ప్రగతికి మెట్లు, అయితే గత ఐదేళ్ల దుర్మార్గ పాలనలో రాష్ట్రం ప్రగతికి దూరమైందన్నారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన పదినెలల్లోనే రాష్ట్రంలో పలు పరిశ్రమల స్థాపనతో పారిశ్రామిక రంగం కళకళలాడుతుందన్నారు. తిరిగి కార్మికుల, పేదల జీవితాల్లో వెలుగు కిరణాలు ప్రసరిస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం కార్మిక లోకానికి అండగా ఉంటుందని, కార్మికులకు, కార్మికులకు 139వ మేడే శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.

## పోలవరం నిర్వాసితులకు తీరని అన్యాయం !గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేయాలి.: అక్కినేని వనజ






ప్రజాభూమి, వేలేరుపాడు

పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీరని అన్యాయం చేస్తున్నాయని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ ఆరోపించారు. మండలంలోని మల్లారం గ్రామంలో సీపీఐ 17,వ మండల మహాసభను రామవరం సర్పంచ్, ఉప సర్పంచ్ పిట్టా ప్రసాద్, కంగాల రమాదేవి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వనజ మాట్లాడుతూ, ముందుగా జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం పహాల్గాంలో జరిగిన దుర్ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండి తగు సహాయం అందించాలన్నారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన నష్టపోతున్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. ప్యాకేజీకి అనర్హులుగా పేర్కొన్న 4,500 కుటుంబాల విషయంలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి న్యాయం చేయాలన్నారు. పోలవరం ప్రాజెక్టుకు సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితుల విషయంలో మానవతాదృ కృథంతో ఆలోచించి న్యాయం చేయాలన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలన్నారు. పోడు భూములకు పట్టాలు ఇచ్చి ఆదివాసీలను ఆదుకోవాలన్నారు. పెద్దవాగు ప్రాజెక్టు మరమత్తులు చేపట్టడం వలన సుమారు 15 వేల ఎకరాల భూమికి నీరు అందుతుందని వెంటనే ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. జీవో నెంబర్ 3 ను అమలు చేసి గిరిజనులకు న్యాయం చేయాలన్నారు. పేద ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టించుకోని పాలన సాగిస్తున్నారన్నారు. కోకోలలుగా ఉన్న సమస్యలను గాలికి వదిలేసి మత విద్వేషాలతో రాజకీయ పబ్బం గడపాలని చూస్తున్న బిజెపికి ప్రజలు తగిన గుణపాఠం నేర్పుతారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయకుండా ప్రైవేట్ వ్యక్తులకు దారాదత్తం చేయటానికి ముందుంటున్నారని పాలకులను దుయ్యబట్టారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన అనేక హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక విలవిల లాడి పోతున్నారని ముందుగా వారిని ఆదుకోవాలన్నారు. భారతదేశంలో పౌష్టికాహారం లోపంతో రక్తహీనత ఏర్పడి లక్షల మంది పిల్లలు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి సరైన ఆహారం అందచేయాలని సూచించారు. భిన్నత్వంలో ఏకత్వంగా జీవిస్తున్న దేశ ప్రజలను విభజించి పాలించాలని ప్రభుత్వాలు చూస్తున్నా యన్నారు. అందరూ ఐక్యతతో పోరాటాలు సాగించి పాలకుల కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ అన్ని సౌకర్యాలతో ఉపాధి హామీ పథకం అమలు చేయాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, ముంపులేని గ్రామాల్లో కనీస వసతులు ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఆయా సమస్యలు పరిష్కరించే వరకు కార్యకర్తలు పోరాటాలు చెయ్యాల న్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి మునీర్, గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మన్నవ యామిని, జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, వేలేరుపాడు జంగారెడ్డిగూడెం కుకునూరు మండలాల కార్యదర్శులు బాడిశ రాము, జెవి రమణారాజు మైసాక్షి వెంకటాచారి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎర్ర మధు, స్థానిక నాయకులు బంధం అర్జున్, మడివి కామయ్య, పిట్టా వీరయ్య, కరటం వెంకటేశ్వర్లు కురిమెళ్ళ వెంకటేశ్వర్లు, కరటం సీతామహాలక్ష్మి, సోడే చిన్నమ్మ, కరక ముత్యాలు, దుర్గారావు, ప్రసాద్ పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష



ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్.టి.ఆర్. భరోసా పించను కింద జిల్లాలో మే నెలలో 2,59,685 మంది ఫించన్ దారులకు 112.98కోట్ల రూపాయిలు పంపిణీ ని సమర్ధవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లో మే నెల ఎన్.టి.ఆర్. భరోసా పింఛన్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశం ల ప్రకారం మే 1వ తేదీ ఉదయం 7.00 గంటలకు పింఛన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. మే 1 వ తేదీ ఫించన్లు ఏదైనా కారణం చేత తీసుకోని వారికి మే 2వతేదీన పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. జిల్లాలో మే 1వ తేది న 100 శాతం ఫించన్లు పంపిణీ చేయాలి అని దానికి అనుగునంగా అధికారులు అందరూ పనిచేయాలన్నారు. జిల్లాలో మే 1వ తేదిన ఉదయం 7 గంటల నుండి ఫించన్లు ఇస్తున్న విషయాన్ని ప్రతి ఫించన్ దారునికి వ్యక్తిగతంగా తెలియచేయాలన్నారు. అలాగే ఫించన్ పంపిణీ సిబ్బంది 5,292 మంది తప్పకుండా మే 1వ తేదీ ఉదయం 7 గంటల కు పంపిణీ ప్రారంభించాలని ఫించన్ పంపిణీ లో ఎక్కడైనా ఏ ఒక్క పొరపాటు జరగకుండా ఫించన్లు పంపిణీ జరగాలని కోరారు. అలాగే ఫించన్ దారులకు ఫించన్ తప్పకుండా ఇంటి వద్దనే ఇవ్వవలెను ఎట్టి పరిస్తితులలో 300 మీటర్స్ లోపు పంపిణీ చేయాలన్నారు. ఎ కారణం చేతనైన చెయ్యవలిసి వస్తే కారణం యాప్ నందు నమోదు తెలియజేయాలన్నారు. ఫించన్ పంపిణీ సమయం లో ఎటువంటి అవినీతి జరిగినా క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఫించన్ దారులతో మర్యాదగా ప్రవర్తిస్తూ వారికి ఫించన్ పంపిణీ దారులకు ముందుగా నమస్కారం చేసి గౌరవం ఇవ్వాలని జిల్లాలోని అందరు మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు, మునిసిపల్ కమిషనర్ ఆదేశించారు. అలాగే మే నెల ఫించన్ పంపిణీ సమయం లో ప్రభుత్వ సందేశం తప్పని సరిగా వినిపించేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్.విజయరాజు, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ కె. భీమేశ్వరరావు, జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ డి. నీలాద్రి, జిల్లా పంచాయతి అధికారి కె. అనురాధ తదితరులు ఉన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ ఏలూరు జిల్లా శాఖ చైర్మన్ గా డాక్టర్ ఎన్ బి ఎస్ వి ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నిక




ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి.

ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న రెడ్ క్రాస్ తల సేమియా భవనంలో డిఆర్ఓ వి విశ్వేశ్వరరావు అధ్యక్షతన, రెడ్ క్రాస్ ఏపీ స్టేట్ బ్రాంచ్ అబ్జర్వర్ పి రామచంద్ర రాజు ఆధ్వర్యంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో రెడ్ క్రాస్ నూతన కమిటీ సభ్యులుగా 11 మంది సభ్యులు ఎన్నికయ్యారు. చైర్మన్గా డాక్టర్ ఎంబీఎస్వీ ప్రసాద్, వైస్ చైర్మన్ గా జె సత్యనారాయణ రాజు, ట్రెజరర్ గా ఎన్ బ్రహ్మానందం, కమిటీ సభ్యులు ఆలపాటి నాగేశ్వరరావు, మునగాల మురళీకృష్ణ, కొత్త గుండు శ్రీనివాస్, మేతర అజయ్ బాబు, పెన్మత్స శ్రీరామరాజు, మోతే పల్లి చంద్రశేఖర్, బొల్లా లక్ష్మీనారాయణ, ఎం. వి వి ఎస్ నాగేశ్వరరావు రెడ్ క్రాస్ సభ్యులు చే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ ఆడిటర్గా గురజాడ శ్రీకాంత్ ఎన్నికయ్యారు. జిల్లా రెవెన్యూ ఆఫీసర్ వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మరియు ఏపీ రెడ్ క్రాస్ అబ్జర్వర్ నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ ఏపీ రాష్ట్ర శాఖ అబ్జర్వర్ పి రామచంద్ర రాజు మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన నూతన కమిటీ సభ్యులతో త్వరలోనే జిల్లా కలెక్టర్ ను కలిసి రెడ్ క్రాస్ కార్యకలాపాలు, తదుపరి చేయబోయే సేవా కార్యక్రమాలు తదితర అంశాల గురించి మాట్లాడతామని అన్నారు. ప్రపంచంలో రెక్రాస్ ఎక్కడ ఉన్నా నిస్వార్ధంగా సేవా కార్యక్రమాలు చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా మాజీ రెడ్ క్రాస్ చైర్మన్ బివి కృష్ణారెడ్డి నీ నూతన కమిటీ సమక్షంలో సత్కరించారు. డిఆర్ఓ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ గతంలో తాను కూడా రెడ్ క్రాస్ సభ్యత్వం పొందానని, నూతనంగా ఎన్నికైన కమిటీ మంచి సేవా కార్యక్రమాలను చేయాలని వారికి అభినందనలు తెలిపారు.మాజీ రెడ్ క్రాస్ చైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ నూతన కమిటీకి అభినందనలు తెలిపి, తన సహాయ సహకారాలు ఎప్పుడు కోరిన రెడ్ క్రాస్ సొసైటీకి అందిస్తానని అన్నారు

నూతన రెడ్ క్రాస్ చైర్మన్ ఎంబీఎస్వీ ప్రసాద్ మాట్లాడుతూ కలెక్టర్ మరియు ప్రెసిడెంట్ రెడ్ క్రాస్ సొసైటీ, ఏలూరు జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో మంచి సేవా కార్యక్రమాలు చేస్తామని, ముఖ్యంగా తల సేమియా, హిమోఫిలియా, సికిల్ సెల్ ఎనీమియా చిన్నారులకు రక్త మార్పిడి వైద్య చికిత్స, పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాలు నిర్వహించి రక్త నిధి కేంద్రంలో బ్లడ్ యూనిట్లు నిల్వలు పెంచుతామని అన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో రోగుల కోసం కృష్ణారెడ్డి నిర్మించిన షెడ్డును మరియు రెడ్ క్రాస్ త్రాగునీరు కుళాయిని డిఆర్ఓ మరియు ఏపీ రెడ్ క్రాస్ అబ్జర్వర్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో ఎన్వి నాంచారయ్య, డాక్టర్ ఆర్ఎస్ఆర్కె వరప్రసాదరావు, రెడ్ క్రాస్ గురజాడ శ్రీకాంత్, రెడ్ క్రాస్ సభ్యులు కడియాల కృష్ణారావు, కూచిపూడి సత్యనారాయణ, రేవూరి శివప్రసాద్, అడుసుమిల్లి నిర్మల, బిఆర్ సిహెచ్ నారాయణ హాజరయ్యారు.

## బాల్య వివాహాలను అరికడదాం




ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి

ఏలూరు జిల్లా, ఏలూరు సిటీ 3వ డివిజన్ నవాబ్ పేట కాలనీ బహుజన సేన ప్రధాన కార్యాలయంలో చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్ (క్రాఫ్) వారి ఆధ్వర్యంలో జిల్లా కోఆర్డినేటర్ ఆర్. వినోద్ కుమార్ నేతృత్వంలో బాల్య వివాహ నిరోధంపై ప్రతిజ్ఞను సంఘ రాష్ట్ర అధ్యక్షులు మత్తే బాబి అధ్యక్షతన బహుజన నాయకులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ సందర్భంగా మత్తే బాబి మాట్లాడుతూ మా కార్యాలయం నందు బాల్యవివాహాలను చేయము. ఒకవేళ ఎవరన్నా బాల్యవివాహాలు తలపెడితే మాకు తెలిస్తే 1098కి సమాచారాన్ని నేనే స్వయంగా ఇస్తానని, బాల్య వివాహాలను అరికడతానని అన్నారుకోఆర్డినేటర్ ఆర్.వినోద్ కుమార్ మాట్లాడుతూ మన జిల్లా,గ్రామాన్ని బాల్య వివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు మా వంతు కృషిచేస్తానని సంఘ నాయకులుకుపూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం జరిగిందన్నారు,ఒకవేళ బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిస్తే మాకు వెంటనే తెలియజేయమని కోరారు,ఈ ప్రతిజ్ఞలో జి.రాజ్యలక్ష్మి,సంఘ సలహాదారులు ఊదరకొండ కుమార రాజా,ఉపాధ్యక్షులు అర్జా రవికుమార్,కోశాధికారి మత్తే కుమార్,పాస్టర్ గేరా అబ్రహం,తుమాటి విక్రమ్, జిల్లా నాయకులు తాటిపూడి రవికుమార్,నాయుడు,డోలా శాంతి తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు నిర్ణయించిన ధరలకు అనుగుణంగానే రైతు బజార్ లో కూరగాయలు నిత్యవసర సరుకులు ప్రజలకు అందజేయాలి...

### మండపేట రైతు బజార్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు



ప్రజా భూమి ప్రతినిధి మండపేట

ప్రజలకు నాణ్యమైన సరుకులు సరసమైన ధరలకు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రైతు బజార్లను నిర్వహిస్తుందని రాష్ట్ర అంచనాల కమిటి చైర్మన్, ఎమెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట రైతు బజార్ ను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికార్లు నిర్ణయించిన ధరలకు అనుగుణంగానే ప్రజలకు రైతుబజార్లో కూరగాయలు, నిత్యావసర సరుకులను అందజేయాలని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు విక్రయించే సరకుల నాణ్యత, ధరలపై స్వయంగా పరిశీలన చేపట్టారు. నాణ్యత లేని ఉత్పత్తులు విక్రయిస్తే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. వినియోగదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి రామకృష్ణ చౌదరి, పాలచర్ల రాంబాబు, ఎస్టేట్ ఆఫీసర్ బోళ్ళ సతీష్, తదితర్లు పాల్గొన్నారు...

## భాష్యం పాఠశాల విద్యార్థినికి టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్‌లో 600 కి 599 మార్కులు సాధించిన విద్యార్థిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే వర్మ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ ఫలితాలలో పిఠాపురం భాష్యం పాఠశాల విద్యార్థిని కె.ప్రేమ సత్య లిఖిత 600 కి 599 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి లో 2వ ర్యాంక్ సాధించి నందుకు పిఠాపురం మాజీ శాసనసభ్యులు మరియు తెలుగుదేశం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తెలుగుదేశం పార్టీ ఆఫీసు ప్రాంగణంలో అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులను శాలువాతో సత్కరించారు. లిఖిత సాధించిన విజయాన్ని నియోజకవర్గంలో విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని భవిష్యత్ లో డాక్టర్ కావాలనుకున్నా విద్యార్థికి అభినందనలు తెలియజేశారు.

భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ వేణు నీ మరియు ఉపాధ్యాయులను అభినందించారు.

## వేసవి తాకిడికి తాగునీరు లేక ప్రజలు ఇబ్బంది

### - అడుగంటన నీరు ఇంకుపోయింది.- ట్రాక్టర్ ద్వారా మంచినీరు అందించిన వెల్దుర్తి సర్పంచి

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లాపిఠాపురం నియోజవర్గం పిఠాపురం మండలం వెల్దుర్తి లో గ్రామ ప్రజలకు నీరందించేమోటార్ మొరాయించింది .భూగర్భ జలాలు అడుగంటి నీరు ఇంకి పోయినది. వేసవి తాకిడికి తాగునీరు లేకప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు .వెంటనే వెల్దుర్తి గ్రామ సర్పంచ్ సూర్నీడి సూర్యప్రసాద్గ్రామ ప్రజల దాహం తీర్చేందుకు ఓ టాంకర్ ఏర్పాటుచేసితాగు నీరు అందించారు శెభాష్ సర్పంచ్ సార్ అంటూగ్రామ ప్రజలు కృతజ్ఞతలు చెప్తున్నారు.

## గోకవరం సొసైటీ అధ్యక్షులు ఘాజింగం సత్తిబాబును పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి, గోకవరం



గోకవరం మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, గోకవరం సొసైటీ అధ్యక్షులు ఘాజింగం సత్తిబాబు ఇటీవలే విశాఖపట్నంలో కంటికి శస్త్ర చికిత్స చేయించుకుని గోకవరం లో గల ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. బుధవారం ఘాజింగం సత్తిబాబుని పరామర్శించి ఆరోగ్య విషయాలు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ, ఆయన వెంట గోకవరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మంగ రౌతు రామకృష్ణ, గోకవరం టౌన్ టిడిపి అధ్యక్షులు పోసిన ప్రసాద్, భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ చైర్మన్ గల్లా రాము, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గునిపే భరత్ తదితరులు పాల్గొన్నారు.

## వెదురుపాకలో అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



ప్రజా భూమి, గోకవరం

గోకవరం మండలం వెదురుపాక గ్రామంలో అభయాంజనేయ స్వామి వారి ఆలయ పునర్నిర్మాణం చేసి బుధవారం అభయాంజనేయ స్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండల టిడిపి అధ్యక్షులు మంగ రౌతు రామకృష్ణ, గోకవరం మండలం ఐటీడీపీ ఛాంపియన్ బత్తుల సారంగదరుడు (ఎస్ బాబు) తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిల్ల అర్జున సార ది (చంటిబాబు) వెదురుపాకమాజీ సర్పంచ్ బొట్ట రామకృష్ణ, వీర అప్పారావు, గొర్రెల శ్రీను, చక్రవర్తి, సీతారాముడు, అప్పలస్వామి పాల్గొన్నారు.

## సింహాద్రి అప్పన్న నిజరూప దర్శనం చేసుకున్న టీటీడీ బోర్డు సభ్యులు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కుటుంబం

ప్రజా భూమి జగ్గంపేట

సింహాచలం సింహగిరిపై కొలువైనవరహా లక్ష్మీ నరసింహస్వామి నిజరూపంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. స్వామివారిని దర్శించు కోవడానికి భక్తులు భారీగా సింహగిరికి తరలి వచ్చారు. వేకువజామున జగ్గంపేట శాసన సభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ తన కుటుంబంతో కలిసి స్వామి వారి నిజరూప దర్శనాన్ని దర్శించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాల స్వీకరించి వేద ఆశీర్వాదం పొందారు. అప్పన్న చందనోత్సవ సందర్భంగా తెల్లవారుజామున ఒంటిగంటకు సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపారు. ఆ తర్వాత స్వామివారి దేహంపై ఉన్న చందనాన్ని వెండి బొరిగెలతో తీసేశారు.. నిజరూపంలోకి వచ్చిన స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు, ఆయన కుటుంబ సభ్యులకు మొదటిగా నిజరూప దర్శనం కల్పించగా.. వారు స్వామివారికి తొలి చందనాన్ని సమర్పించారు. తర్వాత రాష్ట్ర ప్రభుత్వం తరపున రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, టీటీడీ తరపునక కూడా పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉదయం 3 గంటల నుంచి 6 గంటల వరకు ప్రోటోకాల్, అంతరాలయ దర్శనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల నెహ్రూ సతీమణి శ్రీమతి మణిమ్మ, కోడలు లక్ష్మీదేవి, మనవడు అనీష్ నెహ్రూ, వియ్యపురాలు చెక్కపల్లి అన్నపూర్ణ, అన్నవరం రిటైర్డ్ పిఆర్ఓ తులా రాము, బూపాలపట్నం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షుడిగా బత్తుల సత్తిబాబు ప్రమాణ స్వీకారం

**ముఖ్య అతిథిలుగా హాజరైన ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ**

**సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకున్నారన్న ఎమ్మెల్యే నెహ్రూ**

ప్రజా భూమి జగ్గంపేట





ధార్మిక సేవలందించడంలోను, సామాజిక సేవలందించడం లోనూ ఆర్యవైశ్యులు ముందుంటారని అటువంటి సంఘానికి జిల్లా అధ్యక్షుడుగా బత్తుల సత్తిబాబును ఎన్నుకోవడం ఎంతో శుభ పరిణామమని జగ్గంపేట ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ అన్నారు. గోకవరం మండలం కృష్ణుని పాలెం గోపికృష్ణ ఫంక్షన్ హాల్ నందు బుధవారం నాడు తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడిగా టిడిపి నాయకులు బత్తుల సత్తిబాబు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ, రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ,గుడా మాజీ చైర్మన్ గన్ని కృష్ణ హాజరయ్యారు. వివిధ జిల్లాల నుండి ఆర్యవైశ్య ప్రముఖులు నడుమ ఆర్యవైశ్య కుటుంబ సభ్యుల సమక్షంలో సత్తిబాబు తో పాటు ఇతర కమిటీలలో సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ బత్తుల సత్తిబాబుని జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు ఎన్నుకోవడం ఎంతో శుభ పరిణామమని గతం నుంచి కూడా ఆర్యవైశ్యులకు అనేక సేవలందించారన్నారు. ఆర్యవైశ్యులు సమైక్య భావంతో ముందుకు వెళుతుంటారని, పుణ్యక్షేత్రాలతో పాటు, హైదరాబాద్ లాంటి మహానగరంలో కూడా సంఘ సభ్యులకు వసతులు కల్పించడం వంటివి ఎంతో అభినందనీయమన్నారు. గోకవరంలో వృద్ధాశ్రమం నిర్మించి , సేవలందించడంపై సత్తిబాబు దంపతులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. తెలుగుదేశం పార్టీకి సంబంధించిన సమావేశములు ఆయన స్వగృహం నందు నిర్వహిస్తున్నామని, తెలుగుదేశం పార్టీకి అనేక సేవలందించారని ఆయన హయంలో ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి ఎటువంటి కార్యక్రమాలు తలపెట్టిన ప్రభుత్వ నుండి తన వంతు పూర్తి సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా బత్తుల సత్తిబాబు మాట్లాడుతూ నా సేవలను గుర్తించి, జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షుడుగా నియమించినందుకు సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని, బూరుగుపూడి నియోజకవర్గంలో గోకవరం ఉన్నప్పుడు ఎమ్మెల్యే టికెట్ కు చంద్రబాబు వద్దకు ఆర్య సంఘం సపోర్టుతో వెళ్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నెహ్రూ రావడం ఆయన సమక్షంలో ప్రమాణస్వీకారం చేయడం ఎంతో సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య రాష్ట్ర, జిల్లా నాయకులు ప్రముఖులతో పాటు గోకవరం ఆర్యవైశ్య సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేద ఆర్యవైశ్యులను ఆదుకోండి: మంత్రి ఎస్ సవితకు విన్నవించుకున్న కొత్త వెంకటేశ్వరరావు

ప్రజా భూమి జగ్గంపేట



ప్రభుత్వమందిస్తున్న ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ల రుణాలను ఆర్యవైశ్యులలో ఉన్న పేదవారందరిని అర్హులుగా గుర్తించి రుణాలు మంజూరు చేయాలని కోరారు గడువులోగా యూనిట్లు గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్.సవిత కు విన్నవించుకున్న రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండ బాబు) బుధవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఆయన మంతిని కలిసిన అనంతరం మాట్లాడుతూ లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో పేద ఆర్యవైశ్యులసంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తక్షణమే అర్హులను గుర్తించే ప్రక్రియ చేపట్టాలని మంత్రికి స్పష్టంచేశారు. లబ్ధిదారుల ఎంపికలో అర్హులకు మాత్రమే ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రభుత్వం అందజేసే ఆర్థిక చేయూతను వినియోగించుకునేలా పేద ఆర్యవైశ్యులందరూ వివిధ వ్యాపారాలు చేసుకునేలా అవకాశం కల్పించాలని కోరమని తెలియజేశారు.

## ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ఏమైంది.ఆర్ అండ్ బి రహదారి వేస్తారా లేక గోడ నిర్మాణం చేయమంటారా...

**ఇది మా మాట కాదు.... కాదు .... అధికారం చేపట్టిన ప్రస్తుతటీ డి పి పార్టీ ప్రత్తిపాడు ఎమ్మెల్యే**

**వరుపుల సత్య ప్రభ గారి నోటి నుంచి 11 నెలలకు ముందు మాట్లాడిన మాట....**

**అధికారం రాగానే అసలు ఆ మాట తాను మాట్లాడలేనట్లు....**

**చూసి చూడనట్లు ఏమిటమ్మా ఈ రాజకీయం....**

**ప్రజల ఇక్కట్లు మీవి కావా....**

**పనికిమాలిన కాంట్రాక్టర్‌ని ఎందుకు వెనకేసుకొస్తున్నారు....**

**ఇప్పుడు చెప్పండి రమణయ్య పేట జె. అన్నవరం ఆర్ అండ్ బి రహదారి పనులు నెల లోగా వేస్తారా....**

**మేమే గోడ కట్టమంటారా.....**

**సి పి ఐ ఎం ఎల్ వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ రాష్ట్ర కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వర రావు..**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం






ఏలేశ్వరం మండలం రమణయ్యపేట నుండి గొంటువానిపాలెం మీదుగా జె.అన్నవరంవెళ్లే ప్రధాన ఆర్ అండ్ బి రహదారి వెంటనే నిర్మించాలని సిపిఐఎంఎల్ వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ కార్యదర్శి కోసిరెడ్డి గణేష్ డిమాండ్ చేసారు. ఈ రహదారి పై బుధవారం ట్రాక్టర్ లు ఆటోలతో కలిపి భారీ ఎత్తున నిరసనకార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా కొసిరెడ్డి గణేష్ మీడియాతో మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి గోతులు, గుంతలతో రోడ్డు శిథిలవస్థ స్థితిలో పడి ఉన్న ఈ రహదారి సమస్యను వెంటనే పరిష్కరిస్తానని గత 11 నెలల క్రితం ప్రస్తుత టిడిపి ఎమ్మెల్యేగా ఎన్నిక కాకముందు తానే స్వయంగా ఈ రహదారి నిర్మాణం చేయకపోతే గోడ కట్టేస్తామని హెచ్చరించిన వరుపుల సత్యప్రభ నేడు ఆ రహదారి విషయం తనకు తెలియనట్లుగా చూసి చూడనట్లు వ్యవహరించడం ఎంత వరకు సబబు అని సిపిఐ(ఎంఎల్) వినోద్ మిశ్రా పార్టీ ప్రశ్నిస్తున్నట్లు కొసిరెడ్డి గణేష్ ఆమెను ఈ సందర్భంగా నిలదీశారు. పనికిమాలిన కాంట్రాక్టర్ గత వైఎస్ఆర్ ప్రభుత్వహయాంలో ఈ రహదారిని కాంట్రాక్టుకు తీసుకొని బిల్లులు పొందుతూ 28 కోట్ల 86 లక్షల అంచనా వ్యయంతో నిర్మించవలసిన ఈ రహదారిని ప్రస్తుతం 25 కోట్లకు తగ్గించే పరిస్థితి వచ్చిందని కొసిరెడ్డి ఆక్షేపణ చేశారు. నాలుగు సంవత్సరాల నుంచి నత్తనడక గా సాగుతున్న అటు అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన రంపచోడవరం ఎమ్మెల్యే ఇటు ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యేతో పాటు ఒక ఎమ్మెల్సీ కూడా ఈ రహదారి పైనే నిత్యం ప్రయాణం చేస్తున్న ఎందుకు పట్టించుకోవటం లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఎందుకమ్మా ఈ రాజకీయం ఎన్నికల్లో గెలిపిస్తే మూడు నెలల్లోనే ఈ రహదారి నిర్మాణం చేపట్టి తీరుతానాని ప్రజలకు ఇచ్చిన మీ హామీ ఏమైంది తల్లి అని ఆయన ప్రశ్నించారు. ఈ రహదారిని నెల రోజుల్లో పూర్తి చేయకపోతే సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ నాయకత్వం లో ఆటో,ట్రాక్టర్ కార్మికులు,ప్రజల చేత భారీ స్థాయి లో మహా ధర్నా నిర్వహించి ఈ రహదారి కి అడ్డంగా తామే గోడ కట్టి నిరసన తెలియజేస్తామని కొసిరెడ్డి హెచ్చరించారు. .ఏలేశ్వరం,అడ్డతీగల మండలాల మధ్యలో రమణయ్యపేట ,గొంటువాని పాలెం, జే.అన్నవరం వరకు గల 15 కిలోమీటర్ల పరిధిలో ఉన్న ఆర్ అండ్ బి రహదారి గత తెలుగుదేశం ప్రభుత్వం పోయి వైయస్సార్ ప్రభుత్వం పాలన వచ్చి అదీ పోయి తిరిగి మళ్లీ కూటమి లో భాగస్వామిగా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా పట్టించుకోని పాలక కూటమి ప్రభుత్వం పై ఈ సందర్భంగా కోసిరెడ్డి నిప్పులు చెరిగారు. ఈ రోడ్డు పై ఒక ఎమ్మెల్సీ, ఇద్దరు ఎమ్మెల్యేలు ప్రయాణించే ప్రధాన రోడ్డు కనీసం వీరి కంటికి ఈ రహదారి కనిపిస్తుందా అని ప్రశ్నించారు. కనిపిస్తే ఎందుకు ఈ రోడ్డును పట్టించుకోవడం లేదని గత 8 నెలల క్రితం ఈ రోడ్డు వేస్తారా గోడ కట్టించమంటారా అని సిపిఎంఎల్ వినోద్ మిశ్రా నాయకత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి,ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు,మంత్రి నారా లోకేష్ కార్యాలయకు స్వయంగా వెళ్లి వినతి పత్రం అందజేశామన్నారు , వారి కార్యాలయాల నుండి రోడ్డు వేస్తున్నారట కదా అని చరవాణి ద్వారా తెలుపుతున్నారే గాని అసలు ఈ రహదారి నిర్మాణం పరిష్కారం అయ్యే పరిస్థితిలో లేదని గణేష్ బల్లగుద్ది మరీ చెప్పారు . కానీ రోడ్డు మాత్రం పునర్నిర్మాణం చేపట్టలేదు. ఇక్కడ ఉన్న కూటమి ప్రభుత్వ నాయకులకు వాళ్లు అడిగినంత ముడుపులు మధ్య ఒప్పందం కుదరలేదా ఏమిటని ప్రజలు పలు విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వ నాయకులు,అధికారులు స్పందించి వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు సోమల కుసల, నాగులపల్లి అర్జునుడు,రెడ్డి ఆనంద పాల్,మసిరేపు రాజారావు, వల్లి కొండలరావు,నాగిశెట్టి పెద్దసత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మే ఒకటో తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమం

**జిల్లా లో 2,64,520 మంది ఫించన్ దారులకు రూ. 112.80 కోట్లు పంపిణీ:**

**ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా పకడ్బందీగా జరగాలి : జిల్లా కలెక్టర్**

ప్రజాభుమి ప్రతినిధి,చిత్తూరు




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమం మే ఒకటో తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే ఉ. 7 గంటల నుంచి పంపిణీ చేసేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు.. బుధవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా మే 1వ తేదీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ కి సంబంధించి ఎంపీడీఓలు,మున్సిపల్ కమిషనర్లు ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ లో భాగంగా మే ఒకటో తేదీన గురువారం లబ్ధిదారుల ఇంటి వద్దనే పెన్షన్ మొత్తాన్ని ఉ.7 గంటల నుండి పంపిణీ చేసేందుకు అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా లో 2,64,520 మంది ఫించన్ దారులకు రూ. 112.80 కోట్లు మే మాసంలో ఫించన్లు పంపిణీ చేయాలని ఒకటో తారీకు ని 100% పంపిణీ చేసేలా అందుకు అనుగుణంగా అధికారులు అందరూ చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఫించన్ పంపిణీకి నిర్దేశించిన సిబ్బంది తప్పకుండా గురువారం ఉ.7 గంటలకు పెన్షన్ల పంపిణీప్రారంభించాలన్నారు. ఫించన్ పంపిణీ దారులకు మొదటి 4 గంటలలోపు పంపిణీ పూర్తి చేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని ఎక్కడా ఏ ఒక్క పొరపాటు జరగకుండా ఫించన్లు పంపిణీ పారదర్శకంగా పకడ్బందీగా జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గత నెలలలోవివిధ కారణాలతో ఫించన్ తీసుకొని వారికి ఈ నెలలో మొత్తం ఫించన్ పంపిణీ చేయబడునన్నారు. పింఛన్ పంపిణీ సమయం లో ముందు గా పెన్షన్ లబ్ది దారునికి నమస్కారం చేసి గౌరవంగా పింఛన్ పంపిణీ చేయాలనన్నారు. పెన్షన్ పంపిణీకి కేటాయించిన సిబ్బంది నిర్ణీత సమయానికి ముందు గానే పెన్షన్ పంపిణీ ప్రదేశానికి చేరుకొని నిర్దేశించిన సమయానికల్లా పెన్షన్ పంపిణీ ని ప్రారంభించాలన్నారు.

ఎం పి డి ఓ లు, మునిసిపల్ కమిషనర్ లు పగడ్బందీ గా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగేలా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు..

# ప్రశాంతంగా పాలీసెట్ -271 మంది గైర్హాజరు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలో పాలీసెట్ పరీక్ష బుధవారం ప్రశాంతంగా జరిగినట్లు స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, పాలీసెట్ కోఆర్డినేటర్ హరీష్ బాబు తెలిపారు. పట్టణంలోని బాలాజీ డిగ్రీ కళాశాల, బాల యేసు డిగ్రీ కళాశాల, బాల యేసు జూనియర్ కళాశాల, సప్తగిరి కళాశాల, మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో పాలీసెట్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఆయా సెంటర్ల కు 1859 కేటాయించగా 1588 హాజరు కాగా 271 గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు. ఉదయం 9:30 గంటల నుంచి అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. ఆయా పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పాలీసెట్ స్క్వాడ్, మండల విద్యాశాఖ అధికారి గంగప్ప సంబంధిత పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. అలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పాలీసెట్ పరీక్ష ముగియడం పట్ల అధికార వర్గాలు ఊపిరిపించుకున్నాయి.

# ఆర్డిటి సేవలు కొనసాగించాలని సీఎంకు అనంత ఎమ్మెల్యేల వినతి

ప్రజాభూమి, అనంతపురము




అనంతపురంలోని రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి)సేవలను కొనసాగించాలని, ఏ రకమైన ఆటంకాలు రాకుండా చూడాలని అనంతపురం జిల్లా శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పరిటాల సునీతమ్మ, దగ్గుబాటి ప్రసాద్ సురేంద్రబాబు, బండారు శ్రావణి, తదితరులు బుధవారం రాజధానిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి నివేదిక సమర్పించారు. అనంతరం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. ఆర్డిటి సేవలు కొనసాగించడానికి సహాయ సహకారాలు అందిస్తానని సీఎం హామీ ఇచ్చారన్నారు.

# సీనియర్ సివిల్ జడ్జిగా డి. వెంకటేశ్వర్ నాయక్ బాధ్యతల స్వీకరణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం సీనియర్ సివిల్ జడ్జిగా డి. వెంకటేశ్వర్ నాయక్ బుధవారం ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా గతంలో ఇక్కడ సీనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తున్న మానిపాటి శ్రీధర్ శ్రీకాకుళంకు బదిలీ కాగా చిత్తూరు జిల్లా మదనపల్లి లో పనిచేస్తున్న డి వెంకటేశ్వర్ నాయక్ ను హిందూపురం సీనియర్ సివిల్ జడ్జిగా బదిలీ చేశారు. దీంతో ఆయన ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజను వెంకటేశ్వర నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. అదే విధంగా బార అసోసియేషన్ ప్రతినిధులు సీనియర్ సివిల్ జడ్జిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సాహిత్యానికి సరికొత్త సిరి శ్రీశ్రీ-ఘనంగా నివాళులర్పించిన రచయితలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




అభ్యుదయ భావానికి ఇంధనంగా జ్వలిస్తున్న ప్రజాకవి శ్రీశ్రీ అని తపన సాహిత్య వేదిక నిర్వాహకులు సడ్లపల్లె చిదంబరరెడ్డి అన్నారు. మహాకవి శ్రీశ్రీ 115 వ జయంతి సందర్భంగా బుధవారం అ.ర.సం., తపన సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రచయితలు మాట్లాడుతూ, సామాన్య ప్రజలకు అర్థం కాని సంస్కృత పదజాలం, రాజులు రాణుల పరాక్రమము, భోగలాలసలకే పరిమితమైన సాహిత్యాన్ని శ్రీశ్రీ చీల్చి చెండాడినాడారని పేర్కొన్నారు. కవి అనేవాడు అట్టడుగు ప్రజల కడగండ్లను, వారి అణచివేతలను కళ్లారా చూడాలని వారికి ఆలంబంగా నిలిచి వారి సమస్యలను సభ్య సమాజానికి తెలియజేయాలని అనడంతో పాటు భయమెరుగని తన కంఠంతో నినదించాడని తెలిపారు. అలాంటి భావజాలాన్ని ఆదర్శంగా తీసుకొని యుగాలుగా అణచివేతకు గురి అయినవారు ముందుకు పోవాల్సిన సమయంలో కొందరు వెనుక చూపులు చూడడం విచారించదగ్గ విషయమని ప్రముఖ కవి, కథకుడు, నవలాకారుడు సడ్లపల్లె చిదంబరరెడ్డి అన్నారు. అంతకుముందు కాశ్మీర్ లోని పెహల్గాం దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో అ.ర.సం.అధ్యక్షులు సిద్దగిరి శ్రీనివాస్, కార్యదర్శి గంగాధర్, విశ్రాంత ప్రిన్సిపాల్ గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐటిఐ కళాశాల వద్ద డ్రైనేజీ ఏర్పాటు చేయాలి

## -విన్నవించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని శ్రీనివాస ఐటిఐ కళాశాల వద్ద మురికి కాలువ ఏర్పాటు చేయాలని బుధవారం ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహమూర్తి మాట్లాడుతూ, స్థానిక ఐటిఐ కళాశాల వద్ద మురికి కాలువ లేకపోవడంతో నీరు ఎక్కడికక్కడ నిలబడి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. దీనికి తోడు దోమలు పెరిగిపోయి విద్యార్థులు, స్థానికులు అనారోగ్యానికి గురవుతున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. కాలువ నిర్మించకపోవడంతో వర్షాకాలంలో కళాశాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోందని పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వెంటనే సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు తజాముల్, బాలగంగాధర్, సోమశేఖర్, ప్రసాద్, కిషోర్, రాఘువేంద్ర, జయ కీర్తి, అల్తామాస్, భార్గవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణ పరిధిలోని ఎస్. సడ్లపల్లిలో వెలసిన పురాతన ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణలో బుధవారం ధ్వజస్తంభన ప్రతిష్టాపన ఘనంగా జరిగింది. దేవాలయ జీర్ణోద్ధరణ కార్యక్రమంలో భాగంగా ఉదయం స్వామివారికి అభిషేకములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణలో ఏర్పాటు చేసిన ధ్వజస్తంభానికి వేద పండితులు, పురోహితుల మంత్రో చ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ వందలాది మంది భక్తులు, ప్రజల సమక్షంలో ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించారు. పురాతన ఆలయాన్ని పరిరక్షించుకోవాలని జీర్ణోద్ధరణ చేస్తున్నామని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. దాతలు విరాళాలు ఇచ్చి ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆలయ కమిటీ ప్రతినిధులు కోరారు. నూతనంగా దేవాలయ పునః ప్రతిష్ట చేస్తున్న ఆంజనేయస్వామి దేవాలయానికి ఎంతో చారిత్రక చరిత్ర ఉందని, గత 500 సంవత్సరాల క్రితం వ్యాసరాయల మహర్షి చేతుల మీదుగా ఆంజనేయ స్వామి మూలవిరాట్ విగ్రహం ప్రతిష్టించినట్లు పూర్వీకులు పేర్కొంటున్నారని చెప్పారు. కోరిన కోరికలు తీర్చే దైవంగా భావించే ఈ ప్రాంత ప్రజలకు అపారమైన నమ్మకం. అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రతి శనివారం, ఆయా పండుగలు, పర్వదినాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శివారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, లింగారెడ్డి, కృష్ణారెడ్డి, రాజశేఖరరెడ్డి, గోవిందరెడ్డి,వెంకటేష్ రెడ్డి, నారాయణప్ప, బసప్ప,శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్, క్రాంతి, లక్ష్మన్న, తిమ్మారెడ్డి, శబరీష్, శ్రీనాథ్, వీసీసీ చలపతి, రామప్పతో పాటు పెద్ద ఎత్తున మహిళలు, గ్రామస్తులు, దాతలు పాల్గొన్నారు.

# ఆర్డిటీ సంస్థకు విదేశీ నిధులు వచ్చేలా సహకరించండి

## - కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మాజీ సైనికుల విజ్ఞప్తి.. ఫెర్రర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు

ప్రజాభూమి, అనంతపురము

అత్యంత వెనుకబడిన, కరువు జిల్లాగా పేరొందిన అనంతపురం జిల్లాను ఆదుకోవడానికి 1969లో ఏర్పడిన ఆర్ డి టి స్వచ్ఛంద సంస్థను ఆదుకోవాలని, ఎఫ్ సి ఆర్ ఎ లో రెన్యువల్ను చేసి.. విదేశీ విరాళాలను కరువు జిల్లాకు తెచ్చేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని మాజీ సైనికులు విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఉన్న, ఆర్డిటి వ్యవస్థాపకులు విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి అనంతపురం మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మాజీ సైనికులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సైనికుల సంఘం నాయకులు మాట్లాడుతూ, విన్సెంట్ ఫెర్రర్ అనంతపురం జిల్లాలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో కార్యక్రమాలను మొదలు పెట్టారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ అనేక జిల్లాల్లో తమ సేవలను విస్తరించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు అన్నారు. దాదాపు ప్రతి సంవత్సరం రూ.500 కోట్ల బడ్జెట్ తో అనేక సంక్షేమ కార్యక్రమాలు బడుగు, బలహీన వర్గాలకు అందిస్తున్నారన్నారు. వాటిని కొనసాగించాలంటే ఎఫ్ .సి. ఆర్ .ఏ.ను కేంద్ర ప్రభుత్వం నవీకరణ చేయవలసి ఉంటుందనీ, దీనికి రాష్ట్ర ప్రభుత్వం




కూడా సహకారం అందించి తగిన చర్యలు తీసుకుంటేనే నవీకరణ జరుగుతుందని పేర్కొన్నారు. కనుక సంస్థలు రెన్యువల్ చేయడానికి త్వరగా చర్యలు చేపట్టాలని మాజీ సైనికులందరూ ముక్తకంఠంతో నినదించారు. సేవ్ ఆర్డిటి.. సేవ్ అనంత.. అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఫెర్రర్ విగ్రహానికి పూలమాలవేసి తమ నిరసన తెలియజేసారు. ఈ కార్యక్రమం అనంతపురం జిల్లా మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కెప్టెన్ దూదేకుల షేకన్న అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో సంఘం కోశాధికారి టీ. తిమ్మారెడ్డి, సంఘ సభ్యులు మహమ్మద్ ఇర్షాద్, సార్జంట్ రాంగోపాల్, పి సిద్ధన్న, ఎం నరసింహులు, ఎస్ కాజా మొహిద్దీన్, పెంచలయ్య , గొల్ల ఈశ్వరయ్య , ఈ రంగారెడ్డి, వీరాచారి, బి. ఏ. హుస్సేన్ బాలస్వామి, బండి వెంకటరమణ, ఆర్.ఎస్. నాగరాజు, హుస్సేన్ బాషా, అబ్దుల్ రజాక్, అబూ సలేహ్, మహమ్మద్ గౌస్, ఎం సుబ్బరాజు, సోహెల్ నూర్, మాజీ సైనికులు పాల్గొన్నారు.

# ఆర్డీటీ సేవలను పునరుద్ధరించాలి

## -పి.డి.ఎస్.యు. విద్యార్థి సంఘం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

కరువు ప్రాంతంగా గుర్తింపు పొందిన ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేదలకు వరంగా ఉంటున్న ఆర్డిటి సేవలను వెంటనే పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బాబావలి డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకుని తక్షణం ఎఫ్సీఆర్ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేసి ఆర్డీటీ సేవలను యథావిధిగా కొనసాగేలా చూడాలన్నారు. బుధవారం ఈ మేరకు పిడిఎస్ యు సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 1969లో ఆర్డీటీ తమ సేవలను ప్రారంభించిందని తెలిపారు. ప్రభుత్వాల సంక్షేమ పథకాల్లో తమ వంతు భాగస్వామ్య చేస్తోందని,ఆర్డీటీ సేవలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల్లోని 21 జిల్లాలు, 150 మండలాల్లో సేవలను అందిస్తూ 4.51లక్షల కుటుంబాలకు విద్య, వైద్యం, గృహ నిర్మాణాలు, పొదుపు సంఘాలు, వికలాంగులు, క్రీడలు, ఉన్నత విద్య ప్రోత్సాహం, రైతాంగాన్ని ప్రోత్సహించే చర్యలు, కూలీలకు ఉపాధి, యువతకు శిక్షణ లాంటివి అనేకం నిర్వహిస్తోందని తెలిపారు. ప్రతి ఏడాది రూ.300 కోట్లకు పైగా వివిధ సంస్థల, ప్రజల నుండి సహకారంతో నిర్వహిస్తున్న సంగతి అందరికీ తెలిసిందేనన్నారు. ఆర్డీటీ సేవలు దళిత, గిరిజన, బడుగులకు కొంత ఊరట నిచ్చేవని, ఇటీవల కేంద్ర ప్రభుత్వం విదేశీ నిధులపై ఆంక్షలు పెట్టడంతో ఆర్డీటీ నిర్వహిస్తున్న సేవలకు ఆటంకంగా మారిందన్నారు. జిల్లాలో ఉన్న అత్యధిక మంది పేదలకు మంచినీటితో సహా అన్ని విభాగాల్లోనూ ఆర్డీటీ అభివృద్ధి చేస్తోందని పేర్కొన్నారు. 26,925 ఇళ్లను నిర్మించిందని, 3 లక్షలకు పైగా రైతులకు డ్రిప్




ఇరిగేషన్ కల్పించిందని చెప్పారు. దీనికి తోడు కోటి పండ్లు మొక్కలను, మరో కోటి ఇతర మొక్కలను పంపిణీ చేసిందన్నారు. జిల్లాలో అత్యధిక మంది పేదలకు సేవలు అందిస్తున్న ఆర్డీటీ సంస్థను కాపాడడం కోసం ప్రజా ఉద్యమాలను కూడా పెద్ద ఎత్తున నిర్వహించాల్సి వస్తుందన్నారు. కరువు జిల్లా అనంతపురానికే కాకుండా ఇటు ఆంధ్రప్రదేశ్, అటు తెలంగాణలోని అనేక గ్రామాలకు ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ ఓ కల్పతరువు లాంటిదని తెలిపారు. ఆర్డీటీకి ఒక మతం, ఒక ప్రాంతం అనేది లేకుండా రాజకీయాలకు సంబంధం లేకుండా పేదల అభ్యున్నతి కోసం రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) అహర్నిశలు కృషి చేయడం జరుగుతోందన్నారు. ఐదున్నర దశాబ్దాలుగా మానవత్వంతో సేవలు అందిస్తున్న ఆర్డీటీకి కేంద్ర ప్రభుత్వం ఎఫ్సీఆర్ఏ (ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్) రిజిస్ట్రేషన్ను పునరుద్ధరించక పోవడంతో ఆర్డీటీపై ఆధారపడిన ఎంతో మంది జీవితాలు అగమ్యగోచరంగా మారునున్నాయన్నారు. ఇలాంటి సంస్థను కాపాడుకోవడానికి కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చి నరేంద్ర మోడీ ద్వారా మాట్లాడి వాటిని పునరుద్ధరించే విధంగా కృషి చేయాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఈ జిల్లాలో ఆర్డీటీ లబ్ధిదారులందరితో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాల్సి వస్తుందన్న హెచ్చరించారు.

# తలమానికగా సువర్ణ వాసవీ మాత చరవిగ్రహం

## -హిందూపురంలో నేటి నుండి వాసవీ మాత జయంతి ఉత్సవాలు

## -హాజరుకానున్న రాష్ట్ర మంత్రులు

ప్రజా భూమి, హిందూపురం టౌన్

దాతల సహకారంతో 2.50 కిలోల బంగారంతో తయారు చేసిన సువర్ణ వాసవీ మాత చరవిగ్రహం దక్షిణ భారతదేశానికే తలమానికంగా నిలుస్తుందని స్థానిక ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జేపీకే రాము పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి రవీంద్రుడు సంఘం ప్రతినిధులు దొంతి మహేశ్, ప్రకాశ్, అనంత, సీఆర్ మోహన్, పార్థసారథితో కలిసి మాట్లాడారు. హిందూపురంలో వాసవీ ఆలయం నిర్మాణం జరిగి 45 సంవత్సరాలు గడిచిన సందర్భంగా సువర్ణ వాసవీ మాత చరవిగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఈనెల 3వ తేదీన చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టీజీ భరత్. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ చైర్మన్ టీజీ వెంకటేశ్, మంత్రి సవిత, స్థానిక శాసనసభ్యులు బాలకృష్ణ ఆర్యవైశ్య మహాసభ



అధ్యక్షులు చిన్నరామ సత్యనారాయణ, ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు. వాసవీ మాత జయంతి సందర్భంగా గురువారం నుంచి ఈనెల 7వ తేదీ వరకు ప్రతిరోజూ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. 3వ తేదీన మధ్యాహ్నం 8000 ముంది మహిళలకు ఒడిబియ్యం, 4వ తేదీన కుసుమపుత్రిక మహిళా మండలిచే 102 రకాల పిండివంటలతో అమ్మవారికి నైవేద్యం, 7 వ తేదీన ఉదయం ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలు ర్యాలీ, వాసవీ మాత జయంతి కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు, పట్టణానికి చెందిన అన్నివర్గాల ప్రజలు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ఆమె కృపకు పాత్రులు కావాలని కోరారు.

# ఆర్డిటి సేవలు ఆగకుండా కేంద్రంతో చర్చిస్తాం

## అనంతపురం ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు హామీ

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

అనంతపురం జిల్లా ప్రజలకు ఎన్నో శతాబ్దాలుగా విశిష్ట సేవలు అందిస్తూ వస్తున్న ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ గుర్తింపును రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఫలితంగా విదేశాల నుండి వచ్చే ఆర్డిటి సంస్థకు వస్తున్న నిధులు ఆగిపోయాయని, వెంటనే ఆర్డిటి సంస్థకు విదేశీ విరాళాలు అందేలా కేంద్రం ద్వారా సహాయ సహకారాలు అందించాలని అనంతపురం జిల్లాకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేశారు. ఆర్డిటికీ విదేశీ విరాళాలు ఆగిపోయిన నేపథ్యంలో ప్రజా ప్రతినిధులపై ప్రజల నుండి తీవ్ర స్థాయిలో ఒత్తిడి రావడంతో పాటు, నిరసన వ్యక్తం అవుతోంది. దీంతో అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, దగ్గుపాటి ప్రసాద్, పరిటాల సునీత, అమిలినేని సురేంద్రబాబు సీఎంను కలిశారు. అనంతరం తనను కలిసిన విలేకరులతో దగ్గుబాటి మాట్లాడుతూ,



మా సీఎం చంద్రబాబు తో ఆర్డిటి సమస్యను ప్రస్తావించగా, ఈ విషయమై కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి స్వచ్ఛంద సంస్థకు సానుకూలంగా నిర్ణయం వచ్చేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతపురం జిల్లా ప్రజలకు కష్టసుఖాల్లో ఆపద్బాంధవునిగా ఉన్న ఆర్డీటీ సంస్థను పోగొట్టుకునే పరిస్థితిలో జిల్లా ప్రజా ప్రతినిధులు లేరన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో త్వరలో సమావేశం అయ్యే అవకాశాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.

# సమాజాన్ని సరిదిద్దిన మహానుభావుడు బసవేశ్వరుడు

## - బసవేశ్వరుని జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.

ప్రజాభూమి, అనంతపురము



సమాజాన్ని సరిదిద్దే కార్యక్రమాన్ని చేపట్టిన మహానుభావుడు బసవేశ్వరుడు అని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో బసవేశ్వరుడు 894వ జయంతి సందర్భంగా బసవేశ్వరుడి చిత్రపటానికి జిల్లా కలెక్టర్, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈరోజు బసవేశ్వరుడు పుట్టినరోజు అని, ఆయన కవి, ఫిలాసఫర్, గురువుగా, సాంఘిక సంస్కర్తగా కీర్తింపబడ్డారనీ కొనియాడారు. తాను దావణగిరి జిల్లాలో అనుభవ మంటప ఇంటర్మీడియట్ స్కూల్లో చదివానని, దానిని ఆయన మొదలు పెట్టారని, కులాలు, ధర్మాలకు అతీతంగా ఏర్పాటు చేశారనీ గుర్తు చేసుకున్నారు. సమాజం గురించి, మనిషి జీవితం అంటే ఏమిటి, ఏమి సాధిస్తే శాంతిని పొందుతారని ఆలోచిస్తారని అందరినీ మతాలకు తీసుకురావడం జరిగిందన్నారు. బసవేశ్వరుడు ఉత్తర కర్ణాటకలో ఇంటింటి, ఊరూరు పర్యటన చేస్తూ సమాజాన్ని చూస్తూ సమాజాన్ని సరిదిద్దే కార్యక్రమాన్ని చేపట్టిన మహానుభావుడు అన్నారు. ఆయనని మనిషి రూపంలో ఉన్న దేవుడిగా పూజిస్తారన్నారు. బసవేశ్వరుడు



చెప్పింది డా.బి.ఆర్ అంబేద్కర్ చేశారన్నారు. కర్ణాటకలో బుద్ధ, బసవ, అంబేద్కర్ పేరుతో కాలనీలు ఉంటాయని, ఇళ్లల్లో వారి ఫోటోలు ఉంటాయని, వారు ముగ్గురు మహాత్ములు సమాజాన్ని సరిదిద్దే కార్యక్రమంలో పెద్ద కృషి చేశారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆయన వేలాది రచనలు (వచనలు) చేశారని, అందులో చిన్నప్పటి నుంచి నేర్చుకోవాల్సిన వచనాలు ఉన్నాయని, "దొంగతనం చేయవద్దు, ఇంకొకరికి హాని కలిగించవద్దు, అబద్ధం చెప్పవద్దు, తన గురించి పొగడవద్దు, ఇంకొకరిని కించపరిచి మాట్లాడవద్దు, ఇంత చేస్తే చాలు నీ అంతరంగం పరిశుభ్రంగా ఉంటుందని" ఆయన బోధించారన్నారు. సమాజంలో ఉన్న వివిధ ఆలోచనలను ధ్వంసం చేస్తూ, అందరూ సమానమని పెద్ద ఉద్యమం చేసిన మహా వ్యక్తి బసవేశ్వరుడు అన్నారు. తాను పనిలో దేవుడిని చూస్తానని, బసవేశ్వరుని జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా నిలవాలని, సమ సమాజ స్థాపనకు ఆయన చూపించిన బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, డిపిఓ నాగరాజు నాయుడు, జెడ్పి సిఈఓ రామచంద్ర రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, ఐ%డ%పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు యుగేశ్వరి దేవి, వసంతలత, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, వీరశైవ లింగాయత్ నాయకులు రాజు, సతీష్, మల్లికార్జున, ఈశ్వర్ ప్రసాద్, కలెక్టర్ కార్యాలయం సిబ్బంది జిలాన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వధూ,వరులను ఆశీర్వదించిన వైఎస్సార్సీపీ నాయకులు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని ఆర్యవైశ్య నాయకులు కొప్పరపు వెంకటరమణ,పద్మజ ల కుమార్తె వెంకట శిరీష , సూరజ్ వివాహ వేడుకలను కన్నుల పండుగ గా బుధవారంనిర్వహించారు. ఈ కళ్యాణ వేడుక లకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, ఆర్య వైశ్య నాయకులు ప్రముఖులు మండి మర్చంట్ సెక్రెటరీ పుల్లగూర సుధాకర్ , వెంకటేశ్వర దేవస్థానం ఇంచార్జ్ పర్సనల్ ఇన్చార్జి మిట్ట శ్రీహరి , కాంభోజి గంగాధర శెట్టి వాసవి ఫంక్షన్ హాల్ ఇంచార్జ్ మిట్ట జనార్దన్ శెట్టి, నాగభూషణం , కాంబోజి మల్లికార్జున శెట్టి, ఎంఎల్ నరసింహుల శెట్టి, జూటూరు సుగుణాకర్ రావు ఎల్ఐసి చంద్రమౌళి, జూటూరు ప్రభాకర్ రావు, టీచర్ గంగిశెట్టి, ఆర్యవైశ్య సంఘం నాయకులు నూతన వధూవరులకు ఆర్యవైశ్య సంఘం తరపు న అమ్మవారి మెమెంటోను అందించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉద్యోగ అవకాశాలు సద్వినియోగం చేసుకోండి

ప్రజాభూమి, పులివెందుల




పులివెందుల పట్టణంలోని ప్రముఖ వస్త్ర తయారీ సంస్థ ఆదిత్య బిర్లా గార్మెంట్స్ లిమిటెడ్ కంపెనీలో పనిచేయుటకు మహిళలు ముందుకు రావాలని సీఎంఎం హరిప్రసాద్ రెడ్డి, సి ఓ.రామాంజనేయులు, నాగలక్ష్మిలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపం లో మెప్మా ఆధ్వర్యంలో జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ 18 సంవత్సరముల వయసు నుండి 35 సంవత్సరాల వయసు వరకు ఉన్న మహిళలు ఈ ఉద్యోగానికి అర్హులు అన్నారు. ఐదవ తరగతి చదివి ఉంటే చాలు అన్నారు. కంపెనీలో జనరల్ షిఫ్ట్ ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదున్నర వరకు ఉంటుందన్నారు. జీతము 9178 రూపాయలతో ఉచిత టైలరింగ్ శిక్షణ ఇవ్వబడు తుందన్నారు. నెలవారి హాజరు బోనస్ కింద వేయి రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు.చట్ట ప్రకారంగా ఈఎస్ఐ, పిఎఫ్ గ్రాడ్యుయేట్ సౌకర్యం ఉందన్నారు. వైద్య సౌకర్యం, డాక్టర్ కౌన్సెలింగ్ కూడా ఉందన్నారు. మహిళలు వచ్చేందుకు వెళ్లేందుకు ఉచిత బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆసక్తి గలవారు 7780 376816, 9951725717, నంబర్లను సంప్రదించాల న్నారు.

## రేషన్ కార్డ్ ల ఈకేవైసీ నిరంతర ప్రక్రియ గా మార్చాలి

### కేవలం 65 శాతం ప్రజలు మాత్రమే మున్సిపాలిటీ పరిధిలో ఈకేవైసీ నమోదు చేసుకున్నారు

### పట్టణ ఉపాధ్యక్షులు పార్నపల్లి కిషోర్


ప్రజాభూమి, పులివెందుల



రేషన్ కార్డుల ఈకేవైసీ నిరంతర ప్రక్రియగా మార్చాలనిపులివెందుల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు నాలుగవ వార్డ్ కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ అన్నారు. బుధవారం విలేకరుల తో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఈ నెల 30వ తేదీలోగా ఈకేవైసీ చేయించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిం దన్నారు. అయితే రేషన్ కార్డులో పేరున్న ప్రతి ఒక్కరూ ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలి అని లేదంటే రేషన్‌తో పాటు ప్రభుత్వ పథకాలు నిలిచిపోయే అవకాశం ఉందనే కూటమి ప్రభుత్వ నిర్ణయం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోంది అన్నారు. ఉపాధి కోసం వేరే ప్రాంతాలకు వెళ్లిన వారు ,ఇతర ప్రాంతాలలో చదువు కుంటున్న పిల్లలు పరీక్షల సమయంలో సొంత ప్రాంతాలకు రావాలంటే ఇబ్బందిగా ఉందని పిల్లల తల్లి,తండ్రులు వలసదారులు ఆందోళన చెందుతున్నారన్నా రు. అలాగే వృద్ధులకు చిన్న పిల్లలకు వేలిముద్రలు పడక కూడా ఇబ్బందిగా ఉందన్నారు. ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయమైనా ప్రజలకు మేలు చేకూర్చే లా ఉండాలన్నారు. ఇలాంటి నిర్ణయాల వలన ప్రజలు రేషన్ కార్డులు కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని ఈ ప్రక్రియను నిరంత ర ప్రక్రియగా చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సినియర్ నాయకురాలు కృష్ణమ్మ ను పరామర్శించిన వైయస్ విజయమ్మ

ప్రజాభూమి పోరుమామిళ్ల:



హైదరాబాద్ అపోలో హాస్పిటల్లో చికిత్స పొందుతున్న మాజీ ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్పర్సన్ శ్రీమతి పోతిరెడ్డి కృష్ణమ్మను పరామర్శించిన వైయస్ విజయమ్మ. కృష్ణమ్మ ఆరోగ్యానికి సంబంధించి హాస్పిటల్ డాక్టర్లను అడిగి తెలుసుకోవడం జరిగింది అలాగే కుటుంబ సభ్యులతో మాట్లాడడం జరిగింది. ఆ తర్వాత కృష్ణమ్మ త్వరగా కోలుకోవాలని ప్రార్ధన చేయడం జరిగిందని మాజీ ప్రభుత్వ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి పేర్కొన్నారు.

## సిద్ధవటం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపీగా న్యాయవాది ఆదినారాయణ

ప్రజా భూమి ఒంటిమిట్ట:


సిద్ధవటం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపీగా

సిద్ధవటం జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు ఏజిపి గా ఒంటిమిట్ట గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది జి.ఆదినారాయణరావును సిద్ధం కోర్టు ఏజీపీగా నియమిస్తూ ప్రభుత్వము ఉత్తర్వులను జారీ చేసింది. ఈయన గత 12. సంవత్సరాలుగా న్యాయవాదిగా పనిచేస్తున్నాడు. తెలుగుదేశం పార్టీ లో క్రియాశీలకంగా పనిచేస్తూ న్యాయ విభాగంలో పలు కీలక పదవులను చేసి తెలుగుదేశం పార్టీలో గుర్తింపు పొందారు. ఈయన తెలుగుదేశం పార్టీకి చేసిన పనులను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లు సిద్ధవటం కోర్టు గా నియమించారు. ఈ నియామకానికి సహకరించిన ఉమ్మడి కడప జిల్లా లోని నాయకులు, తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ నాపై నమ్మకంతో ఏజీపీ పదవికి వన్నె తెచ్చే విధంగా కృషి చేస్తానని తెలియజేస్తానని అన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి

ప్రజాభూమి, పులివెందుల



ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి అని తహశీల్దార్ నజీర్ అహ్మద్ అన్నారు. బుధవా రం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ పి. రవిశంకర్ పదవీ విరమ ణ పొందారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లా డుతూ రవిశంకర్ తన పనిని నిబద్ధతగా పనిచేశా డని, అందరితో స్నేహభావంతో మెలిగి మన్నలను పొందారన్నారు. ఉద్యోగికి పదవి విరమణ తప్పని సరి అని,పదవి విరమణ అనంతరం వారు ఆరోగ్యంగా ప్రశాంతమైన జీవితం గడపాలని ఆకాక్షించారు. అనంతరం రవిశంకర్ కుటుంబ సభ్యులను దుశ్శాలవాలతో ఘనంగా సత్కరించా రు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ వెంకటరెడ్డి,ఆర్ ఐ షేక్షావల్లి తహశీల్దార్ కార్యాల య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏపీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ని హౌస్ అరెస్ట్ చేయడం చాలా దారుణం

### ప్రశ్నించే గొంతును అడ్డుకుంటారా

### పులివెందుల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు

ప్రజాభూమి, పులివెందుల



ప్రశ్నించే గొంతును అడ్డుకుంటారా అని, ప్రజాస్వా మ్య దేశంలో ప్రజాసమస్యలు పైన పోరాడితే హౌస్ అరెస్ట్ చేయడం చాలా విడ్డురంగా ఉందని పులివెం దుల మండల అధ్యక్షుడు అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజా హక్కులను కాల రాస్తే ఈ రాష్టంలో కాంగ్రెస్ పార్టీ చూస్తూ సహించేది లేదన్నారు. ఉద్దండ రాయుని పాలెంలో షర్మిల పర్యటనను ఖరారు చేయగా ఆమెను ఇంటి నుండి బయటకు వెళ్లకుండా భారీగా పోలీసులు మోహరించడం 2015లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉద్దండరాయుని పాలెం లో శంకుస్థా పన చేసిన ప్రాంతంలో షర్మిల పర్యటించాలని నిర్ణయించినందుకు పోలీసులు ఆంక్షలు విధించడం చాలా బాధాకరమన్నారు.ఇలాంటి బెదిరింపు చర్య లకు కూటమి ప్రభుత్వం పాల్పడితే,కాంగ్రెస్ పార్టీ తరఫున ఉద్యమం మరింత రూపు దాల్చడం ఖాయం.ప్రజాస్వామ్య హక్కులను కాల రాస్తే ప్రజలే కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారు అన్నారు. ఇప్పుడే కూటమి ప్రభుత్వంపై ప్రజలు విసిగి పోయారన్నారు.ఇచ్చిన హామీలునెరవేర్చడం లో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. రాజధాని కోసం అడిగేందుకు వస్తున్న షర్మిలను హౌస్ అరెస్ట్ చేసి అడ్డుకోవడం చాలా దారుణం అన్నారు.

## ఒంటిమిట్ట మండలాధ్యక్షురాలుగా నల్లగొండు లక్ష్మీదేవి బాధ్యతలు

### స్థానిక సంస్థ ఎన్నికల్లో టిడిపి జెండా ఎగరవేస్తాం

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి, డాక్టర్ మధు సూధన్ రెడ్డి

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట మండల పరిషత్ ఇంచార్జ్ అధ్యక్షురాలుగా నల్ల గొండు లక్ష్మీదేవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు మండల అధ్యక్షురాలుగా పనిచేస్తున్న అక్కి లక్ష్మీదేవి అనారోగ్య కారణాలతో మూడు నెలలు సెలవు వెళ్లారు కాగా ఇటీవలతెలుగుదేశం పార్టీ తరపునమండల ఉపాధ్యక్షురాలు గా ఎన్నికైన నల్లగొండు లక్ష్మీదేవి ఎంపీపీగా బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఎంపిపి గా బాధ్యతలు చేపట్టిన నల్లగొండు లక్ష్మీదేవి ఆమె భర్త నల్లగొండు వెంకటసుబ్బారెడ్డి లను శాలవాలతో పూలమాలతో ఘనంగా సన్మానించారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కంచుకోట బద్దలు కొట్టి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేస్తామన్నారు డాక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కడప జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో ఓటమి పాలు చేస్తామన్నారు ఒంటిమిట్ట ఎంపీపీ నల్లగొండు లక్ష్మీదేవి మాట్లాడుతూ ఒంటిమిట్ట మండల అభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేస్తానన్నారు ప్రజా ప్రతినిధులు అధికారుల సహకారంతో పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలను అందిస్తామన్నారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఇంకేసుల భాష పిడుగు సుబ్బారెడ్డి వినోద్ రెడ్డిఎన్వి రమణ వెంకటరమణ సుంకేసుల చౌడయ్య నాగార్జున తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు రఘురామిరెడ్డి దత్తాత్రేయ దిలీప్ ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు వైస్ చైర్మన్ కట్టా యానాదయ్య గఫూరు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం: నాయకులకు,కార్యకర్తలకు అండగా ఉంటాం

### ప్రజాదర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా పార్టీ ధ్యేయ మని,నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటా మని, ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నివాసంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మహిళలకు మాయమా టలు చెప్పి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని, విద్యార్థులను, నిరుద్యోగులను నిలువెత్తున మోసం చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. పది నెలల పాలనలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పోయిందన్నారు. ఉచిత బస్సు, అమ్మ ఒడి లాంటి పథకాలను నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారన్నారు. అంతకు ముందుగా పులివెందులనియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతా ల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యల ను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చర వాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.

## గొర్రెల పెంపకంలో లాభాలను గడించాలి: గొర్రెల ఫారం ను ప్రారంభించిన ఎంపీ

ప్రజాభూమి, పులివెందుల



గొర్రెల పెంపకంలో లాభాలను గడించాలి అని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని హెలిప్యాడ్ సమీపంలో మున్సిపల్ చైర్మన్ ఏర్పాటు చేసిన గొర్రెల పెంపకం ఫారం ను ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, తొండూరు మండల వైకాపా ఇన్చార్జి వైఎస్ మదన్ మోహన్ రెడ్డి లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం గొర్రెల ఫారం ఏర్పాటు చేసేందుకు సబ్సిడీ లోన్ వివరాలు,నాటు కోళ్ల ఫారం గురించి వారు అడిగి తెలుసుకున్నారు. గొర్రెల,నాటు కోళ్ల ఫారం ఏర్పాటు చేసి పదిమందికి ఉపాధి కల్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరయ్య, కౌన్సిలర్లు కోడి రమణ, కిషోర్,కోఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, వైకాపా నాయకులు పద్మనాభరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగవైభవంగా బసవ జయంతి వేడుకలు గ్రామోత్సవంలో కోలాట ప్రదర్శన

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని గర్ల్స్ హై స్కూల్ సమీపంలో ఉన్న ఉమామహేశ్వరస్వామి ఆలయం (బసవన్న కట్ట)లో బుధవారం 892వ బసవ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురు జంగమ వీరశైవ లింగాయతి సంఘం ఆధ్వ ర్యంలో ఈ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఉదయం ఉమామహేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు. రెడ్డి విశ్వనాథం, ఉమాదేవి దంపతులు రూ. 1.25 లక్షల విలువ చేసే బసవేశ్వరస్వామి పంచలోహ విగ్రహా న్ని చేయించారు. ఈ సందర్భంగా వారు తమ ఇంటి వద్ద నుంచి మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా వచ్చి ఆలయంలో కొలువుతీర్చారు. అనంతరం విగ్రహానికి విశేష పూజలు నిర్వహించా రు. సాయంత్రం ప్రత్యేక వాహనంలో బసవేశ్వరుడి ని ఉంచి ప్రత్యేకంగా అలంకరించారు. గ్రామోత్సవం వెంబడి వీరశైవ లింగాయతి మహిళలు కలశాలు పట్టుకుని గ్రామోత్సవంలో పాల్గొన్నారు. భక్తులు హరహర మహదేవ శంభో శంకర, జై బసవేశ్వర నామస్మరణలతో ముందుకు సాగారు.ఈ గ్రామోత్స వంలో కొత్తపల్లె పవన్ బృందంచే కోలాట ప్రదర్శన ప్రత్యేకంగా ఆకట్టుకుంది. గ్రామోత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారికాల వీధి, మెయిన్ బజార్, పూలంగళ్ల సర్కిల్, ముత్యాల వారి వీధి. గాడిచర్ల వారి వీధుల మీదుగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ గ్రామచవంలో స్వామివారిని భక్తులు దర్శించుకుని కాయ కర్పూరం అందజేశారు.



## హొటల్లు, మాంసపు దుకాణాలను తనిఖీ చేసిన ఆహార భద్రత అధికారిని

ప్రజాభూమి, పులివెందుల





పులివెందుల పట్టణంలోని హొటళ్ల ను, చికెన్, మటన్ షాపులను ఆహార భద్రత అధికారులు బుధవారం తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భం గాఆహార భద్రత అధికారిని ఎం హరిత పులివెందు ల మున్సిపల్ కమిషనర్ రాముడు ఆధ్వరంలో పలు హొటల్లు మాంసపు దుకాణాలు,దుకాణాలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఎక్కువరోజులు ఫ్రిజ్లో ఉంచిన మటన్, చికెన్ ను ఇతర ఆహార పదార్థాలు వాడరాదని సూచిం చారు. మాంసపుదుకాణాల యందు నిల్వ ఉంచిన మాంసాన్ని విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకో వడం జరుగుతుందన్నారు. మాంసపు దుకాణ యజమానులు శుభ్రత పాటించాలని వారిని హెచ్చరించారు. ఎఫ్ ఎస్ ఏ ఐ 2006 యాక్ట్ ప్రకారం మాంసపు దుకాణా దారులు, రెస్టారెంట్లు, హొటల్ యజమానులు ,ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. లేకుంటే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో కృష్ణార్జున రెడ్డి, విష్ణుకుమార్ రెడ్డి, దావీదు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ హామీతో పారిశుద్ధ కార్మికుల సమ్మె విరమణ

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లి గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులు తమకు 5 నెలల నుండి జీతాలు ఇవ్వలేదని సమ్మెకు పిలుపునిచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న పంచాయతీ ఈవో అవినీతి ఆరోపణల కారణంగా 2 నెలల క్రితం సస్పెండ్ అయ్యారు. దీంతో పారిశుధ్య కార్మికులకు 5 నెలలుగా జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఒకసారి కార్మికులందరూ జీతాలు వెంటనే చెల్లించాలని ధర్నా చేపట్టగా, సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు వారితో మాట్లాడి తొందరగా జీతాలు వచ్చేలా చూస్తానని చెప్పి ధర్నా ను విరమింపజేశారు. ఇంతవరకు ఇక్కడకు నూతన ఈవో రాకపోవడంతో కార్మికులకు జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కార్మికులు ఏకమై పంచాయితీ కార్యాలయం లో సమ్మెకు పిలుపునిచ్చారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు మరొక సారి వారితో చర్చలు జరిపారు. నూతన ఈవో 2, 3 రోజుల్లో రానున్నారని, వచ్చిన వెంటనే మీకందరికి జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో పంచాయతీ కార్మికులు సమ్మె ను మరొకసారి విరమింపజేశారు.

# ఐసిడియస్. ప్రాజెక్ట్. లింగ విచక్ష సంపూర్ణ ఆరోగ్యం పై అవగాహన

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండలం పరిదిలో డ్వాక్రా బజార్ నందు కిశోరి వికాసం సమ్మర్ ప్రోగ్రామం మీటింగ్ జరిగినది ఈ మీటింగ్ నందు ఎం ఎస్ కకెలను ఆశా వర్కర్స్ వివో ఏ ఓ ఏ ఏ ను ఉద్దేశించి ఎంపీడీవో మాట్లాడుతూ లింగ వివక్షత, సంపూర్ణ ఆరోగ్యం, నాణ్యమైన విద్య, వ్యక్తిగత ఋతు స్రావం పరిశుబ్రత, లైంగిక వేధింపులు గురించి వివరించినారుఎం ఎస్.కె లు కన్వీనర్స్ కావున అందరిని ముందుగానే.అవగాహనకల్పించవలసిందిగా ఆదేశించి యున్నారు. బి సుశీల దేవి సిడిపిఓ మాట్లాడుతూ బాల్య వివాహాల గురించి, మానవ అక్రమ రవాణా గురించి, ఆత్మ రక్షణ, నైపుణ్యం ఉపాది గురించి వివరించినారు. కిశోరి వికాసం సమ్మర్ ప్రోగ్రామం అందరు కలసి విజయవతం చేయాలని తెలియ పరచారు. ఈ కిశోరి వికాసం మే నెల రెండవ తేది నుండి జూన్ నెల పదవ తేది వరకు ప్రతి మంగళ వారం ప్రతి శుక్ర వారం కిశోరి వికాసం మీటింగ్ జరపాలని తెలియ చేసినారు. కిశోరి వికాసం సమ్మర్ ప్రోగ్రామం మీటింగ్ కి సభ్యులు గా ఎం ఎస్ కె. ఏ డబ్ల్యు డబ్ల్యు, ఆశా వివో ఎస్ లు వుంటారు. ముఖ్యంగా ఎం.ఎస్.కెకన్వీనర్ గా ఉంటారు. ఈ మీటింగ్ నకు హాజరు అయిన వారు ఎంపీడీవో బి శ్రీనివాసులు . సిడిపిఓ బి సుశీలదేవి ఏపీనాగరాజు ఏటీఎం పిచ్చయ్య ఐ సి డి ఎస్ సూపర్ వైజర్స్ పి అరుణకుమారి పి లతా సాల్మని ఈ వాసవి ఎం ఎస్ కె ఆశాలుఈ డబ్ల్యు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# ఏపీ పిసీసీ చీఫ్ షర్మిలారెడ్డిని అరెస్టు చేయడం హేమమైన చర్య.

## తీవ్రంగా ఖండించిన జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రెహానా బాను.

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఏపీ పిసిసి చీఫ్ షర్మిలారెడ్డిని పోలీసులు అక్రమంగా హౌస్ అరెస్ట్ చేయడాన్ని ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రెహనా బేగం బుధవారం న ఒక ప్రకటనలో తీవ్రంగాఖండించారు.ఈ సందర్భంగా రెహానా భాను మాట్లాడుతూ ఉద్దండరాయుని పాలెంలో పర్యటించాలని షర్మిల నిర్ణయం లో భాగంగా బుధవారం న షర్మిల ఉద్దండరాయుని పాలెం పర్యటనకు వెళ్లాల్సి ఉండగా విజయవాడ లోని ఆమె నివాసంలో పోలీసుల అక్రమంగా షర్మిల రెడ్డిని హౌస్ అరెస్ట్ చేశారని తెలిపారు.షర్మిల నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించడాన్ని ఆమె కండించారు.2015లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాజధాని నిర్మాణానికి ఉద్దండరాయుని పాలెంలో శంకుస్థాపన చేశారన్నారు.షర్మిల రెడ్డి పర్యటనను చూసి ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించిందని ఎద్దేవా చేశారు.

# డాక్టర్ స్వర్ణగీతను మర్యాద పూర్వకంగా కలిసిన దేవలూటి శంకర్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం .ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్. జె ఏ సీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ దేవలూటి శంకర్ ఈరోజు పొదిలి పట్టణం లో డాక్టర్ స్వర్ణగీత ను మర్యాదపూర్వకంగా కలిసి డాక్టర్ గీత కి శాలువాతో సన్మానం చేసి, పూలబొకే అందజేసి మాట్లాడడం జరిగింది..ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డాక్టర్ స్వర్ణగీత కి మెడికల్ బోర్డు సభ్యురాలుగా నియమించడం జరిగింది..డాక్టర్ స్వర్ణగీత పొదిలి పట్టణం లో చుట్టూ పక్కల గ్రామాల ప్రజలకు ఎక్కువ సమయం అందుబాటులో ఉండి వైద్యంఅందిస్తూమంచి పేరుతెచ్చు కున్నారు..గత 10 సంవత్సరాలనుండి సామజిక సేవా కార్యక్రమాలలో కూడా డాక్టర్ స్వర్ణగీత పాల్గొంటూ పేద విద్యార్థిని, విద్యార్థుల పై చదువులకు సహాయం అందిస్తూ వస్తున్నారు..గతంలో కూడా డాక్టర్ స్వర్ణగీత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ సభ్యురాలుగా తన సేవలను అందించారు..ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా డాక్టర్ స్వర్ణగీత కి మంచి డాక్టర్ గా, ఫుడ్ కార్పొరేషన్ సభ్యురాలుగా గుర్తింపు తెచ్చుకున్నారు. చాలా మందికి సూపరిచితురాలు..డాక్టర్ గీత ప్రకాశం జిల్లా, పొదిలి పట్టణానికి చెందిన వారు అయినప్పటికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో డాక్టర్గీతని అభిమానిస్తూంటారు. భవిష్యత్ లోను ఇంకా మంచి మంచి ఉన్నత పదవులలో ఉండాలని శంకర్ ఆకాంక్షించారు

# నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ అలీ జహీర్ కు ఘన సన్మానం



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పట్టణ బార్ అసోసియేషన్ ఎన్నికలలో ఘన విజయం సాధించి అధ్యక్షునిగా ఎన్నికైన ప్రముఖ సీనియర్ న్యాయవాది సయ్యద్ అలీ జహీర్ ను కంభం మాజీ జడ్పీటీసీ మరియు లయన్స్ క్లబ్ సభ్యులైన జాకీర్ హుస్సేన్, మహబూబ్ బేగ్ లు అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలో ఆయనకు గల అపారమైన అనుభవంతో కక్షి దారులకు మరియు బార్ అసోసియేషన్ కు విలువైన సేవలందించి పదవికి వన్నె తేగలరని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు హరికృష్ణ, అచ్చిరెడ్డి, వెలుగొండయ్య పాల్గొన్నారు.

# ప్రధాని సభను విజయవంతం చేయండి

## బిజెపి నేత డాక్టర్ ఏలూరి పిలుపు



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం రాజధాని నిర్మాణ పనులకు పునఃశంకుస్థాపన మహోత్సవం సందర్భంగా ఈ నెల 2 వ తేదీ అమరావతి లో జరుగు భారత ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభను జయప్రదం చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.మోదీ పర్యటన రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యత గలదని ఆయన పేర్కొన్నారు. అమరావతిని అభివృద్ధి చేయాలన్న సంకల్పానికి ఇది నూతన శక్తిని, ప్రేరణను కలిగిస్తుందని, కావున ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు సమష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అమరావతిని వాస్తవిక రాజధానిగా తీర్చిదిద్దడంలో కేంద్రం మద్దతు చాలా కీలకమని అన్నారు. రూ 43 వేల కోట్ల నిధులతో రాజధాని నిర్మాణ పనులకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయడం హర్షణీయమని అన్నారు. భవిష్యత్తులో అమరావతి నగరం దేశం లోనే ఒక ప్రత్యేకమైన ప్రాంతంగా గుర్తింపుపొందుతుందని, తద్వారా కొన్ని వేల మందికి ఉద్యోగ అవకాశాలలభించనున్నాయని ఆయన అన్నారు. బీజేపీ పార్టీ అమరావతి, ఏపీ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉంటుందని, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందడుగు వేస్తుందని డా. రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు.

# జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ మహిళలకు ఉపాధి అవకాశాలు

ప్రజాభూమి, వేంపల్లె

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఉపాధి కల్పన, వ్యవస్థాపక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మే 2న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు వేంపల్లె వెలుగు కార్యాలయం ఉద్యోగ సమన్వయ కర్త చంద్రబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రముఖ సంస్థ ఆదిత్య బిర్లా గార్మెంట్స్ పులివెందుల నందు నిరుద్యోగ మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఉన్న వెలుగు కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని సమాచారం కోసం 7780376816, 8374491240, 9121692569 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# అడవుల్ని రక్షించుదాం పర్యావరణాన్ని కాపాడుదాం - డీఎఫ్ఓ భరణి ఐఎఫ్ఎస్

## అడవుల్లో మొక్కలు నాటడం అభినందనీయం-సీఈఓ నరేంద్రన్ ఐఎఫ్ఎస్

ప్రజా భూమి,రామచంద్రాపురం

అటవీ శాఖకు చెందిన అడవులలో ప్రతి ఒక్కరూ పచ్చదనాన్ని పెంపొందించి..... పర్యావరణాన్ని కాపాడాలని చిత్తూరు జిల్లా అటవీ శాఖ అధికారిణి భరణి ఐఎఫ్ఎస్ అన్నారు. మండలంలోని కొత్త కండ్రిగ సమీపంలో ఉన్న అటవీ ప్రాంతాన్ని పచ్చదనంగా మార్చేందుకు ప్రాణ యోగ ఆశ్రం వ్యవస్థాపకులు కైలాష్ గురూజీ చేపట్టిన అటవీ ఆధునీకరణ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆమె బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన చిత్తూరు అటవీ శాఖ అధికారిణి భరణి ఐఎఫ్ఎస్, తిరుపతి బయో ట్రీమ్ సీఈవో నరేంద్రన్ ఐఎఫ్ఎస్ ల కు ప్రాణ యోగ ఆశ్రం వ్యవస్థాపకులు సి. కైలాస్ గురూజీ కుమార్తె కృపా కామాక్షి సాధర



స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అడవుల సంరక్షణతోనే మానవ మనుగడ, సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని పేర్కొన్నారు. ఆశ్రం పక్కనున్న అటవీ భూమిలో ప్రాణ యోగ ఆశ్రం 250 మర్రి, వేప, రావి తదితర చెట్లను నాటి సంరక్షించడం అభినందనీయమని ఆమె తెలిపారు. తిరుపతి బయోట్రీమ్ సీఈఓ నరేంద్రన్ ఐఎఫ్ఎస్ మాట్లాడుతూ అటవీ భూముల్లో పచ్చదనాన్ని పెంపొందించటం ఆనందదాయకం అన్నారు. మొక్కల సంరక్షణకు



ప్రత్యేక సూచనలు, సలహాలు ఇచ్చారు. సమాజంలో ప్రతి ఒక్కరూ వన సంరక్షణే... మన సంరక్షణ నినాదాన్ని పాటించాలని పిలుపునిచ్చారు. మొక్కల పెంపకానికి ముందుకొచ్చినందుకు ఆశ్రమ నిర్వాహకులను అటవీ శాఖ అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య, డిఆర్ఓ కరన్ సింగ్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కుమార్, సిబ్బంది పద్మనాభం, ప్రాణ యోగ ఆశ్రం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుయానిమేటర్ల పై ప్రభుత్వం వెంటనేచర్యలు తీసుకోవాలి

## నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు

ప్రజాభూమి పోరుమామిళ్ల

కడప జిల్లా పోరుమామిళ్ల మండలం పరిధిలో ఉన్న డాక్రా మహిళలకు లోన్లు రాయాలంటే భారీగా ముడుపులు అడుగుతున్నారని ద్వాక్రా మహిళలు ఆవేదన. నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు. పోరుమామిళ్ల మండలం లోని కొంతమంది యానిమేటర్లు కొన్ని సంవత్సరాల నుండి ఇక్కడే పాతుకుపోయి మేమే రాజులం అనే విధంగా నటిస్తూ వారికి నచ్చిన గ్రూపులకు మాత్రమే లోన్లు రాయిస్తూ అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ద్వాక్రా సంఘాల మహిళలు వారి బాధను మా దృష్టికి తీసుకురావడం జరిగింది. కొంతమంది యానిమినేటర్లు కొన్ని సంవత్సరాల నుండి ఇక్కడే పాతుకుపోయి వారికి నచ్చిన విధంగా చేస్తున్నారని గతంలో కూడా పోరుమామిళ్ల మండలం వెలుగు కార్యాలయంలో దాదాపు 40 లక్షల రూపాయలు దుర్వినియోగం చేసిన గాని ఇంతవరకు ఎలాంటి చర్యలు లేవు .స్థానికేతరులను ఇక్కడ యానిమేటర్లుగా నియమించడం వలన అనేక రకాలుగా ఇబ్బందులు కలుగుతున్నాయి. ప్రభుత్వం మూడు సంవత్సరాలు దాటిన వారందరినీ సొంత మండలంలో ఉంచకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ కొంతమంది యానిమేటర్లు మేమే మండలానికి రాజులమని



ఏలుతున్నారు మూడు సంవత్సరాలు దాటిన వారందరినీ వెంటనే బదిలీ చేసి కొత్తవారిని యానిమేటర్లుగా నియమిస్తే మాకు న్యాయం జరుగుతుందని ద్వాక్రా మహిళా సంఘాలు ఆవేదన చెందుతున్నారు. ద్వాక్రా సంఘాలలో లోన్లు రాయడంలో భేదాలు చూపిస్తున్నారని కులం వారీగా ముడుపులు ఇస్తేనే తప్ప మాకు లోన్లు రాయటం లేదని యానిమేటర్లు కొంతమంది మండల అధికారులుగా చలామన అవుతున్నారని ద్వాక్రా సంఘాల మహిళలు వారి బాధను తెలియజేయడం జరిగింది. ఇప్పటికైనా జిల్లా అధికారులు వెంటనే స్పందించి పోరుమామిళ్ల మండలం యానిమేటర్ల పై పూర్తి విచారణ జరిపించి ఇక్కడే పాతుకుపోయిన పాతవారిని తొలగించి పక్క మండలాల వారిని నియమించి ద్వాక్రా సంఘాల అభివృద్ధికి జిల్లా జిల్లా అధికారులు తగు న్యాయం చేయగలరని నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర సెక్రటరీ ముత్యాల ప్రసాదరావు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వ వెంటనే వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళన ర్యాలీలు రాస్తారోకాలు చేసి మహిళలకు న్యాయం జరిగే విధంగా తమ ముందు ఉంటామని వారు హెచ్చరించారు.

# చిన్ననాటి స్నేహ జ్ఞాపకాలతో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాభూమి ముద్దనూరు

చిన్ననాటి స్నేహ జ్ఞాపకాలతో సుదూర ప్రాంతాల్లో ఉన్న తమ చిన్ననాటి స్నేహితులను కలుసుకునేందుకు ఉత్సాహంగా పాల్గొని వేడుక చేసుకున్నారు.దాదాపు 34 సంవత్సరాల క్రితం స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో 1986 నుండి 1991 వరకు చదివిన విద్యార్థినీ విద్యార్థులు, పాఠశాలను, వారి స్నేహాన్ని గుర్తు చేసుకుంటూ బుధవారం పాఠశాల ఆవరణంలో ఘనంగా వేడుక చేసుకున్నారు. ఉదయం 9 గంటల నుండి ప్రారంభమైన ఈ ఘనమైన వేడుకలో పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ వారి చిన్ననాటి రూపురేఖలు మారిన ఒకరినొకరు పరిచయం చేసుకుంటూ, ఆత్మీయంగా పలకరించుకుంటూ, వీరిలో కొందరు ఒకరిపై ఒకరు పంచులు వేసుకుంటూ కలకల కిలకిల నవ్వులతో కార్యక్రమాన్ని ఘనంగా చేసుకున్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని చేసుకునేందుకు ఏర్పాటుచేసిన వారి స్నేహితులను తోటి స్నేహితులే సన్మానాలతో సత్కరించారు. అలాగే తమకు విద్యాభ్యాసం చేసిన గురువులను సత్కరించుకొని తమ గురుభక్తిని



చాటుకున్నారు.ముద్దనూరు బాలుర ఉన్నత పాఠశాలలో 1986 -1991 సంవత్సరంలో ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సమ్మేళనం కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజబాబు మాట్లాడుతూ 36 సంవత్సరాల తర్వాత ఇక్కడ కలుసుకోవడం మీ అందరి అదృష్టంగా భావిస్తున్నానని పాఠశాలకు 50 కుర్చీలు, 27,000 వేల రూపాయలు ఇచ్చినటువంటి మీ అందరికీ మా పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు మనోహర్ రెడ్డి, ప్రసాదు, రమాదేవి, శివప్రభాకర్ రెడ్డి, మహబూబ్ సాహెబ్ ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ గుర్తు చేసుకున్నారు.


# ఏనుగుల నుంచి పంట, ప్రాణ నష్టాన్నిఅరికట్టండి..!

**అటవీ సంరక్షణాధికారి అజయ్ కుమార్ నాయక్ కు వినతిపత్రం**

**సమర్పించిన:చంద్రగిరి జనసేన ఇన్చార్జ్ దేవర మనోహర్ ..**

ప్రజాభూమి ,చంద్రగిరి:

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో, ముఖ్యంగా చంద్రగిరి నియోజకవర్గంలో ఏనుగుల దాడులు నుంచి పంట, ప్రాణా నష్టాన్ని అరికట్టాలని చంద్రగిరి జనసేన పార్టీ ఇన్చార్జ్ దేవర మనోహర్ ప్రభుత్వ ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణాధికారి అజయ్ కుమార్ నాయక్ వినతిపత్రం సమర్పించారు. బుధవారం విజయవాడలోని అజయ్ కుమార్ నాయక్ ను కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా దేవర మనోహర్ మాట్లాడుతూఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇటీవల కాలంలో ఏనుగుల దాడులు విపరీతంగా పెరిగిపోయాయి. ఈ సమస్య వల్ల రైతుల ప్రాణాలకు, పంటలకు, ఆస్తులకు భారీ నష్టం జరుగుతోంది. ప్రస్తుత పరిస్థితి:-1. ఏనుగులు రోజుకు అనేకసార్లు గ్రామాల్లోకి ప్రవేశించి, పంటలు, ఇళ్లు, నిల్వ ధాన్యాన్ని నాశనం చేస్తున్నాయి. 2. కొందరు రైతులు తమ పొలాల్లో రాత్రులు కాపలా కాస్తున్నారు, కానీ ఏనుగుల దాడులను నుంచి తమను తాము రక్షించు కోలేకపోతున్నారు. 3. ఇటీవల చిన్నగొట్టిగల్లు



మండలం, చిట్టేచర్ల పంచాయతీ, దాసరిగూడెంలో రైతు సిద్దయ్య ఏనుగుల దాడిలో మృతి చెందారు.

4.ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 14 ఏళ్లలో 42 మంది గజదాడులకు బలైపోయారు. వీరిలో కొద్దిమంది మినహా ఆరుగాలం కష్టించి సాగుచేసిన పంటలను రక్షించుకునే క్రమంలో ప్రాణాలు పోగొట్టుకున్న రైతులే వున్నారు.

**ప్రభుత్వ ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణాధికారి వినతి:**

1.ఎలక్ట్రిక్ ఫెన్సింగ్, మరియు సోలార్ ఫెన్సింగ్ వేయడం, అటవీ సమీప ప్రాంతాల్లో కందకాలు తవ్వడం ద్వారా ఏనుగులను అడవి వైపుకు తరలించవచ్చు. 2.వన్యప్రాణి శాఖ సిబ్బంది సంఖ్యను పెంచడం, తద్వారా ఏనుగుల కదలికలపై నిఘా ఉంచవచ్చు. 3.తక్షణ నష్టపరిహారం- ఏనుగుల దాడుల వల్ల నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందించడం. 4.దీర్ఘకాలిక పరిష్కారం కోసం, అడవులు మరియు వ్యవసాయ భూముల మధ్య, "బఫర్ జోన్లు" ఏర్పాటు చేయడం. 5.కమ్యూనిటీ అవేర్నెస్ ప్రోగ్రామ్ లు, రెవెన్యూ, హార్టీకల్చర్, అగ్రికల్చర్, పోలీస్, ఫారెస్ట్ అధికారులతో అవేర్నెస్ ప్రోగ్రామ్ లు నిర్వహించడం, తద్వారా ఏనుగులతో ఎలా వ్యవహరించాలో రైతులు తెలుసుకోవచ్చు. 6.అటవీ ప్రాంతంలో ఏనుగుల సంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతంలో నీటి తొట్టెలు ఏర్పాటు చేయడం ద్వారా గ్రామాల్లోకి రాకుండా అరికట్టవచ్చు.

**సానుకూల స్పందన:-**

పై సమస్యలపై ప్రభుత్వ ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణాధికారి అజయ్ కుమార్ నాయక్ సానుకూలంగా స్పందించారు. మంచి సూచనలు చేశారని అభినందించారు. త్వరలో ఫీల్డ్ విజిట్ చేస్తానన్నారు. మే 5 వ తేదీన జరగబోయే సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో మరియు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో సమస్యలపై చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారని దేవర మనోహర్ అన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి..!

ప్రజా భూమి,చంద్రగిరి: పూతలపట్టు- నాయుడుపేట జాతీయ రహదారిలో చంద్రగిరి నూర్ జంక్షన్ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు గాయపడిన సంఘటన బుధవారం ఉదయం చోటుచేసుకుంది . గాయపడ్డవారిలో చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందినట్లు స్థానిక పోలీసులు తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి.చంద్రగిరి ఇందిరమ్మ కాలనీకి చెందిన సంతోష్ కుమార్ (46) తన ద్విచక్ర వాహనంలో చంద్రగిరి వైపు వెళ్తూ ఎదురుగా వస్తున్న



ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నాడు. ద్విచక్ర వాహనదారులకు ఇద్దరికీ గాయాలయ్యాయి. సమాచారం అందుకుని పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడ్డ వారిని తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి లో చికిత్స పొందుతూ సంతోష్ కుమార్ మృతి చెందాడు. మృతునికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR. Cell :9110780469/ 9502116677